# నేషనల్ న్యూస్ NATIONAL NEWS REPORTER రిపోర్టర్

విలేకరులు కావలెను
నేషనల్ న్యూస్ NATIONAL NEWS REPORTER రిపోర్టర్
RNI:APTEL/25/A2293
నేషనల్ న్యూస్ రిపోర్టర్‌గా ఆంధ్ర మరియు తెలంగాణ ప్రాంతాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను
అర్హత: నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి.
సంప్రదించండి
7668886666
8549845435

సంపుటి: 01, సంచిక:291 ఎడిటర్: కొట్లపల్లి ఫౌజియ పేజీలు: 08 వెల : రూ.1/- సోమవారం- 31 -ఆగస్టు - 2026


## మేం ఎవరికి ఏం అమ్మాలో ఎవరూ చెప్పనక్కర్లేదు

- సజావుగా చర్చలు.. విఫలమైతే ఇరాన్‌పై మళ్లీ దాడులే: ట్రంప్
- టర్కీకి ఎఫ్-35 ఫైటర్ జెట్లను విక్రయించడంపై నెతన్యాహు అభ్యంతరం
- టర్కీ తమకు నమ్మకమైన భాగస్వామి అన్న ట్రంప్
- తన విషయంలో టర్కీ నమ్మకంగా వ్యవహరించిందని వ్యాఖ్య




టర్కీకి ఎఫ్-35 ఫైటర్ జెట్లను విక్రయించడంపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వ్యక్తం చేసిన అభ్యంతరాలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా తోసిపుచ్చారు. మిగతా 2లో

## 'నన్ను అరెస్ట్ చేస్తారా?'.. మమ్దానీపై విరుచుకుపడ్డ నెతన్యాహు

- అంతర్జాతీయ నేరాల న్యాయస్థానం (ఐసీసీ) జారీ చేసిన అరెస్ట్ వారెంట్ నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి (యూఎన్‌జీఏ)హాజరైతే అరెస్టు చేస్తామంటూ న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



అంతర్జాతీయ నేరాల న్యాయస్థానం (ఐసీసీ) జారీ చేసిన అరెస్ట్ వారెంట్ నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశానికి (యూఎన్‌జీఏ)హాజరైతే అరెస్టు చేస్తామంటూ న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ చేసిన వ్యాఖ్యలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మమ్దానీ వ్యాఖ్యలు సమాజంలో మిగతా 2లో

## మంత్రి పదవికి నారా లోకేశ్ వెంటనే రాజీనామా చేయాలి



- డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయన్న రోజా
- 427 మందికి అక్రమంగా పోస్టులు కట్టబెట్టారని ఆరోపణ
- లోకేశ్ రాజీనామా చేసేంత వరకు పోరాటం ఆగదని వ్యాఖ్య
- చంద్రబాబు ప్రాణం ఆంధ్రజ్యోతి పేపర్‌లో ఉంది'

డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాల నిర్వహణలో భారీగా అక్రమాలు, కుంభకోణం జరిగాయంటూ మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పై నిప్పులు చెరిగారు. తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెకండ్ గేట్ వద్ద వైసీపీ యువజన, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీలో రోజా మిగతా 2లో

## పశుగ్రాసానికి కొరత లేదు..
## 5 నెలలకు సరిపడా నిల్వలు సిద్ధం

ఏపీపై ఎల్‌నినో పంజా.. సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష

అజయ్ విజయం.. యావత్ దేశానికే గర్వకారణం

జూలైలో 69 శాతం లోటు వర్షపాతం

- రానున్న నెలల్లో 40 శాతం వరకు వర్షాభావ పరిస్థితులు
- పత్తి, వరి పంటలపై ప్రభావం.. 122 మండలాలను గుర్తించిన ప్రభుత్వం
- పంటల రక్షణకు అత్యవసర ప్రణాళిక.. ప్రత్యామ్నాయాలపై దృష్టి
- దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ప్రెసిషన్ ఆంకాలజీ క్యాన్సర్ సెంటర్... ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా ఒప్పందం
- ఏపీ ప్రభుత్వంతో ఆస్ట్రాజెనెకా, ఇతర దిగ్గజ సంస్థల ఒప్పందం
- అమరావతిలో ఇంటిగ్రేటెడ్ జెనోమిక్ సొల్యూషన్స్ సెంటర్ ఏర్పాటు
- ఊపిరితిత్తులు, రొమ్ము కేన్సర్ రోగులకు అధునాతన జన్యు పరీక్షలు
- దేశంలోనే తొలిసారిగా ప్రెసిషన్ ఆంకాలజీ విధానం ప్రారంభం
- అందరికీ ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు
- ఆంధ్రప్రదేశ్‌పై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా చూపుతోంది. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.



ఆంధ్రప్రదేశ్‌పై ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా చూపుతోంది. రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, నీటిపారుదల శాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సమీక్షకు మంత్రి అచ్చెన్నాయుడు జూమ్ ద్వారా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు పరిస్థితి తీవ్రతను ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో జూలై నెలలో ఏకంగా 69 శాతం లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. రాబోయే మూడు నెలల్లో సగటున 35 నుంచి 40 శాతం వరకు వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. జూన్ నుంచి నవంబర్ మధ్య కాలంలో సాధారణంగా 844 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఈసారి కేవలం 551 మి.మీ మాత్రమే కురిసే మిగతా 2లో

## ప్రజా పంపిణీ ద్వారా ప్రజలకు
## స్టీమ్ రైస్ అందేలా ఏర్పాట్లు


29 వేల రేషన్ దుకాణాలు మరింత బలోపేతం

రాష్ట్రంలో అమలుకు సన్నహాలు

1000 మీ మార్టుల ఏర్పాటుకు కేంద్రం సహకారం

రేషన్ బియ్యం లో 10 శాతం నూకల బియ్యం ఉండేలా చర్యలు

ఢిల్లీ పర్యటనలో పౌర సరఫరాల శాఖామాత్యులు ప్రహ్లాద్ జోషి, ఉన్నతాధికారులను కలిసిన రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖా మాత్యులు నాదెండ్ల మనోహర్



న్యూఢిల్లీ,జులై 27: ప్రజాపంపిణీ వ్యవస్థలో ప్రజలకు స్టీమ్ రైస్ అందించడం ద్వారా వారికి పౌర సరఫరాల శాఖ సేవలను మరింత చేరువ చేయొచ్చని, దీనిద్వారా ప్రజలకు నాణ్యమైన బియ్యం అందడంతో పాటు, బియ్యం అక్రమ రవాణా నిరోధానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని దీనికి కేంద్ర పౌర సరఫరాల శాఖ సహకారం ఎంతో అవసరమని రాష్ట్ర పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ చెప్పారు. రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా సోమవారం ఆయన ఢిల్లీలో కేంద్ర మిగతా 2లో

## ప్రధాని మోదీకి సీఎం విజయ్ లేఖ




- తమిళనాడు సీఎం విజయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఒక లేఖ రాశారు.
- రాజ్యసభలో జలశక్తి శాఖ సహాయ మంత్రి ఇచ్చిన సమాధానాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన ఈ లేఖలో కోరారు.

తమిళనాడు సీఎం విజయ్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఒక లేఖ రాశారు. రాజ్యసభలో జలశక్తి శాఖ సహాయ మంత్రి మిగతా 2లో

## వైఎస్సార్‌సీపీ నిరసన ర్యాలీల
## విజయవంతంపై వైఎస్ జగన్ హర్షం

వెయిట్‌లిఫ్టర్ వల్లూరి అజయ్‌కు వైఎస్ జగన్ అభినందనలు

- జైల్లో ఉన్న సీదిరి అప్పలరాజును పరామర్శించనున్న జగన్
- డీఎస్సీ పేపర్ లీకేజీ, స్పోర్ట్స్ కోటా పేరిట అన్యాయాలపై వైఎస్సార్‌సీపీ తలపెట్టిన నిరసన ర్యాలీల విజయవంతంపై పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.
- పేపర్ లీకేజీ నుంచి స్పోర్ట్స్ కోటా పోస్టుల భర్తీ వరకు జరిగిన ప్రతి అక్రమంపైన సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని గట్టిగా గొంతెత్తారు.




తాడేపల్లి : డీఎస్సీ పేపర్ లీకేజీ, స్పోర్ట్స్ కోటా పేరిట అన్యాయాలపై వైఎస్సార్‌సీపీ తలపెట్టిన నిరసన ర్యాలీల విజయవంతంపై పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు అన్ని జిల్లాల్లోనూ బారీగా జరిగిన నిరసన మిగతా 2లో

## కరోనా కంటే ప్రమాదకరంగా
## ఎల్ నినో వర్షాభావ పరిస్థితులు

'వీబీ జీ రామ్ జీ'తో ఎల్ నినోకు చెక్

- రాబోయే 4 నెలలు చాలా కీలకం
- కరువు తీవ్రతపై గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిచండి
- చిరుధాన్యాలు సాగుపై రైతులు దృష్టి సారించాలి
- వీబీ జీ రామ్ జీ తో ఉపాధి, మౌలిక సదుపాయల కల్పన



పెనుకొండ/శ్రీసత్యసాయి : కరోనా కంటే ప్రమాదకమైన ఎల్ నినో వర్షాభావ పరిస్థితులను వీబీ జీ రామ్ జీ పథకంతో ధీటుగా ఎదుర్కొందామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి మిగతా 2లో

## కుప్పంలో కొనసాగుతున్న నారా భువనేశ్వరి పర్యటన.. క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ ప్రారంభం



- కుప్పంలో రెండో రోజు పర్యటించిన నారా భువనేశ్వరి
- క్యాన్సర్ స్క్రీనింగ్ యూనిట్ తో పాటు రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన వైనం
- కుప్పానికి 30 పరిశ్రమలు తెచ్చి వేలాది ఉద్యోగాలు కల్పిస్తామన్న భువనేశ్వరి
- రాష్ట్ర అభివృద్ధికి సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని వెల్లడి

ముఖ్యమంత్రి చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గంలో తన పర్యటనను రెండో రోజు కొనసాగించారు. ఈ సందర్భంగా ఆమె పలు అభివృద్ధి, మిగతా 2లో

## నిరసన కాదు
## కృతజ్ఞత ర్యాలీ

అంగన్వాడీల ర్యాలీపై వైసీపీ ఫేక్ ప్రచారం

ఫేక్ న్యూస్ అంటూ లోకేశ్ ట్వీట్

- కృతజ్ఞతా ప్రదర్శనను వైసీపీ నేతలు నిరసనగా చిత్రీకరిస్తున్నారన్న లోకేశ్
- లోకేశ్ పర్యటనలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారంటూ వైసీపీ విమర్శలు
- తన పెనమలూరు పర్యటనలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారంటూ వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు.
- వైసీపీ ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు 'అమ్మ ఒడి' పథకాన్ని నిరాకరించి తీవ్ర ద్రోహం చేశారని ఆయన మండిపడ్డారు
- ప్రస్తుత కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీల పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకోవడంతో... వారు సంతోషంతో తనకు ధన్యవాదాలు తెలిపేందుకు ర్యాలీగా వచ్చారని లోకేశ్ స్పష్టం చేశారు.
- అంగన్‌వాడీలు తెలిపిన కృతజ్ఞతా ప్రదర్శనను వైసీపీ నేతలు వికృత ఆలోచనలతో నిరసనగా చిత్రీకరిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



తన పెనమలూరు పర్యటనలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలిపారంటూ వైసీపీ చేస్తున్న ఆరోపణలపై ఏపీ మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా స్పందించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు 'అమ్మ ఒడి' పథకాన్ని నిరాకరించి తీవ్ర ద్రోహం చేశారని ఆయన మండిపడ్డారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీల పిల్లలకు కూడా 'తల్లికి వందనం' పథకాన్ని వర్తింపజేస్తూ మిగతా 2లో

## చర్చకు నేనొస్తా...




- మంత్రి నారా లోకేశ్ కు పేర్ని నాని బహిరంగ సవాల్
- డీఎస్సీ ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అక్రమాలు జరిగాయన్న పేర్ని నాని
- డీఎస్సీ అవకతవకలపై చర్చకు రావాలని లోకేశ్ కు సవాల్
- చంద్రబాబు వస్తే చర్చకు జగన్ వస్తారని వ్యాఖ్య

డీఎస్సీ ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో భారీ అక్రమాలు జరిగాయంటూ మంత్రి నారా లోకేశ్ పై మాజీ మంత్రి, వైసీపీ నేత పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా 2లో

మొదటి పేజీ తరువాయి

## మూడు దశాబ్దాల నిరీక్షణకు తెర..
# రేపు వెలిగొండ పండుగ వద్ద కలుసుకుందాం

ఇచ్చే ప్రగతి మార్గమని ఆయన అభివర్ణించారు. ఈ ప్రాజెక్టు మొదటి దశ ద్వారా 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు, 4 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ మహాయజ్ఞం కోసం తమ భూములను, ఇళ్లను, పుట్టి పెరిగిన ఊళ్లను త్యాగం చేసిన 11 గ్రామాల నిర్వాసితులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు తెలిపారు. నల్లమల కొండలను చీల్చుకుంటూ నల్లమల సాగర్‌లోకి కృష్ణమ్మ జలాలు దూసుకువస్తాయని, ఆ ప్రాంత ప్రజల దశాబ్దాల నీటి కష్టాలను సమూలంగా కడిగేస్తాయని ముఖ్యమంత్రి ధీమా వ్యక్తం చేశారు. రేపటి నుంచి మొదలయ్యే వెలిగొండ జలసిరులు ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త రెక్కలు తొడుగుతాయని అన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని పురస్కరించుకుని 'వెలిగొండ పండుగ' వద్ద కలుద్దామంటూ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.

## రాయలసీమ అభివృద్ధిపై పవన్ కల్యాణ్ స్పెషల్ ఫోకస్

సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి పవన్ కల్యాణ్ చేపట్టిన జల సంరక్షణ చర్యలతో రాయలసీమ సస్యశ్యామలం కానుంది. ఉపాధి హామీ ద్వారా 62 వేల ఎకరాల్లో ఉద్యాన సాగు చేపట్టారు. దీని ద్వారా 28 వేల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. నీటి కుంటలు, ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి చెందనున్నాయి. 50 వేలకు పైగా ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరిగింది. పాడి రైతులకు అండగా గోకులాలు, నీటి తొట్టెలను నిర్మించారు. సీమ దాహార్తి తీర్చేందుకు జేజేఎం-అమరజీవి జలధారాలు సిద్ధమవుతున్నాయి. 13 నగర వనాలతో పట్టణాల్లో పచ్చదనం పెంపొందనుంది.చేసిన విషయం తెలిసిందే. పవన్ కల్యాణ్ చేపట్టిన జల సంరక్షణ చర్యలతో రాయలసీమ సస్యశ్యామలం కానుంది. ఉపాధి హామీ ద్వారా 62 వేల ఎకరాల్లో ఉద్యాన సాగు చేపట్టారు. దీని ద్వారా 28 వేల మంది రైతులకు లబ్ధి చేకూరనుంది. నీటి కుంటలు, ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల వృద్ధి చెందనున్నాయి. 50 వేలకు పైగా ఎకరాల్లో సాగు విస్తీర్ణం పెరిగింది. పాడి రైతులకు అండగా గోకులాలు, నీటి తొట్టెలను నిర్మించారు. సీమ దాహార్తి తీర్చేందుకు జేజేఎం-అమరజీవి జలధారాలు సిద్ధమవుతున్నాయి. 13 నగర వనాలతో పట్టణాల్లో పచ్చదనం పెంపొందనుంది.

# ఏపీలో ప్రభుత్వం అనేది ఉందా?'

లేదని, కరువు నెలకొందని, మరొకవైపు నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోయాయని మండిపడ్డారు. ప్రస్తుతం మధ్యతరగతి ప్రజల పరిస్థితి చాలా దుర్భరంగా ఉన్నా, కూటమి పాలకులు చీమ కుట్టినట్లు కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు(ఆదివారం) విశాఖపట్నం నుంచి మీడియాతో మాట్లాడిన బొత్స.. రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభం ఉంటే, కూటమి ప్రభుత్వం మాత్రం వ్యక్తిగత ఆరోపణలతోనే కాలక్షేపం చేస్తుందని ధ్వజమెత్తారు. 'రాష్ట్రంలో వర్షాలు పడటం లేదు.. కరువు నెలకొంది, రోజుకు 10 సార్లు కరెంట్‌పోతుంది. విద్యుత్ సమస్యపై ప్రభుత్వం ఎందుకు మాట్లాడటం లేదు. డీఎస్సీలో పరీక్షలు రాయకుండానే ఉద్యోగాలు ఇచ్చారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ ఉద్యోగాలు అమ్ముకుంది. డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయి. జీవోలు ఇవ్వడం.. రద్దు చేయడం ఏంటి?, గ్యాస్ రూ. 937.. మధ్య తరగతి ప్రజలు ఎలా బ్రతకాలి?, అన్నపూర్ణ లాంటి ఏపీలో కిలో బియ్యం రూ. 70 ఉందిరాష్ట్రంలో చంద్రబాబులా అందరూ డబ్బులొన్న వాళ్లు ఉండరు. ధరలు పెరిగినట్లు తలసరి ఆదాయం పెరుగుతుందా?, పంచదార కేజీ రూ. 75 ఎలా కొనాలి?, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగితే ప్రజలు ఎలా బతకాలి. రాష్ట్రంలో క్రైం పెరిగింది. హత్యలు, అత్యాచారాలు, గంజాయి ఇవే రాష్ట్రంలో కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో వర్షాలు పడటం లేదు, కరువు నెలకొంది. పబ్లిక్ మీటింగ్‌ల్లో చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. టైం పాస్ చేయడానికి చంద్రబాబు అరకు రావాలా?, అసలు రాష్ట్రంలో ప్రభుత్వం అనేది ఉందా?' అని ప్రశ్నించారు బొత్స.

# నేపాల్‌లో విరిగిపడిన భారీ మంచు కొండ

ఢిల్లి : నేపాల్‌లోని హిమాలయ పర్వత శ్రేణుల్లో ఊహించని రీతిలో పెను విపత్తు సంభవించడం తెలిసిందే. ఆ జలప్రళయం 700కి పైగా ప్రాణాలను బలిగొంది. సహాయక చర్యలు కొనసాగేకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతోంది. భారీ మంచు దిబ్బ (గ్లేసియర్) కుప్పకూలడంతో ఏర్పడిన ప్రచండమైన ప్రవాహం ఓ ప్రాంతాన్ని పూర్తిగా తుడిచిపెట్టేసింది. గంటకు 169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన ఈ మంచు, రాళ్ల వరద సృష్టించిన బీభత్సం వివరాలను శాస్త్రవేత్తలు తమ నివేదికలో వెల్లడించారు. వారి కథనం ప్రకారం, లాంగ్‌టాంగ్ లిరుంగ్ పర్వత శ్రేణిలో సుమారు 16,700 అడుగుల ఎత్తు నుంచి ఓ భారీ మంచు శిఖరం విరిగిపడింది. దాదాపు 1.5 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ మంచు పర్వతం, భారీగా రాళ్లు, మట్టి సహా సమీపంలోని నదిలో కుప్పకూలింది. దీంతో నదిలో సుమారు 300 అడుగుల ఎత్తున ఓ రాకాసి అల ఏర్పడింది. ఈ భీకర ప్రవాహం అసాధారణ వేగంతో పర్వత లోయల గుండా ప్రయాణించింది. గంటకు 169 కిలోమీటర్ల వేగంతో దూసుకొచ్చిన ఈ మంచు, బురద, రాళ్ల మిశ్రమ ప్రవాహం ధాటికి దాని మార్గంలోని గిరాంగ్ పోర్ట్ అనే ప్రాంతం పూర్తిగా జలసమాధి అయింది. క్షణాల్లోనే ఈ ప్రాంతం రూపురేఖలు లేకుండా సర్వనాశనమైందని శాస్త్రవేత్తలు వివరించారు. హిమాలయాల్లో వాతావరణ మార్పుల కారణంగా ఇలాంటి విపత్తులు సంభవిస్తున్నాయని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## భారత్- ఉజ్బెకిస్థాన్ ట్రేడ్ డీల్- యురేనియం సరఫరా,
# యూపీఐ చెల్లింపులకు ఒప్పందాలు

మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 1 బిలియన్ డాలర్లుగా ఉండగా, దీనిని 2030 నాటికి ఏకంగా 5 బిలియన్ డాలర్లకు పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. మైనింగ్, పర్యటకం, సంస్కృతి, విద్య, ఆయుర్వేదం తదితర కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఇరు దేశాలు 11 ఒప్పందాలపై సంతకాలు చేశాయి. రక్షణ రంగంలో కూడా సహకారాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఇక్కడ ఉజ్బెకిస్థాన్ నుంచి భారత్‌కు దీర్ఘకాలికంగా (లాంగ్ టర్మ్ సప్లై) యురేనియం సరఫరా చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇరు దేశాలు అంగీకరించాయి. డిజిటల్ చెల్లింపుల రంగంలో కూడా భారత్‌కు కీలక పురోగతి లభించింది. ఇక్కడ భారత్‌కు చెందిన ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్, ఉజ్బెకిస్థాన్‌కు చెందిన నేషనల్ ఇంటర్‌బ్యాంక్ ప్రాసెసింగ్ సెంటర్ జేఎస్‌సీ మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని ద్వారా భారతీయ యూపీఐ యాప్స్‌ను ఉపయోగించే వారు ఉజ్బెకిస్థాన్‌లోని ఖ్యూ= నేషనల్ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వ్యాపార చెల్లింపులు చేసే అవకాశం ఏర్పడుతుంది.

# రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు అభివృద్ధి చేస్తున్నాం

ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం క్యాంటీన్, ఎస్కలేటర్, 2 లిఫ్టులు, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ సంవత్సరం చివరి నాటికి వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు. వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునికీకరణ పనులు పూర్తైన తరువాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆగ్రహం : చేవెళ్లలో హైదరాబాద్ బీజాపూర్ రహదారి రోడ్డు పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, రోడ్డు పనుల్లో ఆలస్యం ఎందుకు జరుగుతుందని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు వంకర టింకర్లు ఉండడంతో భూసేకరణ సమయంలో పరిశీలించలేదా అని అధికారులను ప్రశ్నించారు. రోడ్డు మలుపులు ఎక్కువగా ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డుకు ఇరువైపులా హెచ్చుగా ఉండటంతో ఒకవైపు సర్వీస్ రావడం, మరోవైపు రాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు తడబడడంతో హైదరాబాద్ బీజాపూర్ రోజువారి పనుల విషయంలో సమీక్షా సమావేశం నిర్వహించి రైతులు, స్థానికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కాల యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, మున్సిపల్ ఛైర్ పర్సన్ దేవర సమత వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు మనీషా అనంత్ రెడ్డి, శైలజా రెడ్డి తదితరులు ఉన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి..
# అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్



"కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిది. ఇక్కడ నాయకులకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. అయితే, అదే సమయంలో పార్టీ క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చామని, అయితే కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగా ఆలస్యం జరిగిందని వివరించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఓపిక చాలా అవసరమని ఆయన సూచించారు. మంత్రులు కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి నేతల విషయంలో నెలకొన్న వివాదాలపై అడిగినప్పుడు, ఆ అంశాలను పార్టీ అధిష్ఠానం చూసుకుంటోందని మహేశ్ గౌడ్ తెలిపారు. పార్టీలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని, సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో పార్టీలోని సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారమవుతాయని, నాయకుల అసంతృప్తి తొలగిపోతుందని, నామినేటెడ్ పదవుల భర్తీ కూడా పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. మహేశ్ గౌడ్ చేసిన ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణపై చర్చ ఊపందుకుంది. సెప్టెంబర్‌లో జరగబోయే కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి బెర్త్ ఖాయమనే ఊహాగానాలు బలపడ్డాయి.

# నగరం నడిబొడ్డున కాంగ్రెస్ భారీ భూ కుంభకోణం'.. సీఎం రేవంత్‌కు హరీశ్ లేఖ

మొదటి పేజీ తరువాయి

దశాబ్దాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆస్తులను కమీషన్ల కోసం పాలకులు ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తున్నారని మండిపడ్డారు. 'ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలేసిన రేవంత్ సర్కార్.. రియల్ ఎస్టేట్ ఏజెన్సీగా మారిపోయింది. రూ.500 కోట్ల విలువ చేసే ఆయిల్‌ఫెడ్ భూములను కేవలం రూ.87 కోట్లకు ప్రైవేటు పరం చేయడానికి సిద్ధమైంది' అని హరీశ్ లేఖలో రాసుకొచ్చారు. ఆ సొమ్మును చెల్లించేందుకు ఆయిల్‌ఫెడ్ సిద్ధంగానే ఉందని, అయినా వారిని కాదని ప్రైవేటు వ్యక్తులకై భూములను ఇచ్చేందుకు ప్రభుత్వం ఎందుకు ఉత్సాహం చూపిస్తోందని ఆయన ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ప్రైవేట్ శక్తులకు తలొగ్గకుండా వందల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తిని చిత్తశుద్ధితో కాపాడామని,



ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే.. పేదల పొట్టగొట్టి పెద్దలకు పల్లీలు, బఠాణీల్లా వేల కోట్ల రూపాయల భూములు పంచుతోందని ఘాటు విమర్శలు చేశారు. 1987లో సుప్రీంకోర్టు ప్రైవేట్ సంస్థకు మొట్టికాయలు వేసి ప్రభుత్వానిదే హక్కు అని తేల్చినా.. కమీషన్ల కోసం కాంగ్రెస్ నేతలు తీర్పులనే తుంగలోకి తొక్కారని ధ్వజమెత్తారు. ఒకవైపు సామాన్యుల ఇళ్లను 22ఏ జాబితాలో పెట్టి వేధిస్తున్న ప్రభుత్వం.. మరోవైపు ఖరీదైన ప్రభుత్వ భూములను కమీషన్ల కోసం కారుచౌకగా ప్రైవేట్‌కు ధారాదత్తం చేస్తోందని ఫైరయ్యారు. ఇలా స్వార్థం కోసం ఇష్టారాజ్యంగా ఆస్తులు అమ్ముకుంటూ పోతే భవిష్యత్తులో గుడికి, బడికి, చివరికి శ్మశానానికి కూడా రాష్ట్రంలో స్థలం మిగలదని మండిపడ్డారు. తక్షణమే ముఖ్యమంత్రి ఈ అక్రమ కేటాయింపును రద్దుచేసి, ఆ భూమిని ఆయిల్‌ఫెడ్‌కే దక్కేలా ఫ్రీహోల్డ్ హక్కులు కల్పించాలని హరీశ్‌రావు సూచించారు. ప్రజల సొత్తును ప్రైవేట్ వ్యక్తులకు దోచిపెడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని, ఈ నిర్ణయం వెనక్కి తీసుకునే వరకు మహా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.

# విశాఖలో అంతర్జాతీయ స్థాయి ఆసుపత్రి.. ఏఐజీకి శంకుస్థాపన చేయనున్న లోకేశ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం గణనీయంగా తగ్గనుంది.

### భారీ పెట్టుబడి, ఉపాధి అవకాశాలు

విశాఖలో ఏర్పాటు చేస్తున్న ఏఐజీ ఆసుపత్రి ద్వారా సంస్థ రాబోయే ఐదేళ్లలో దశలవారీగా రూ.2,000 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 9,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. నిర్మాణం పూర్తయ్యే నాటికి ఆసుపత్రి మొత్తం సామర్థ్యం వెయ్యి పడకలకు చేరుకుంటుంది. ఔట్ పేషెంట్ విభాగం (ఓపీడీ) ద్వారా రోజుకు 5,000 మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందించేలా దీనిని తీర్చిదిద్దుతున్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చిన తర్వాత సుమారు 1000 మంది డాక్టర్లు ఇక్కడ సేవలు అందించనున్నారు.

### ప్రాజెక్టు స్వరూపం, నిర్మాణ ప్రణాళిక

విశాఖలోని ఎండాడలో మొత్తం 9 ఎకరాల విస్తీర్ణంలో ఈ ఆసుపత్రి క్యాంపస్‌ను, మరో 2.5 ఎకరాల్లో నర్సింగ్ కళాశాలను నిర్మించనున్నారు. వైద్య సేవలు, శిక్షణ, పరిశోధనలతో పాటు రోగులు, వారి కుటుంబ సభ్యులకు అవసరమైన అన్ని సదుపాయాలతో కూడిన సమగ్ర హెల్త్‌కేర్ ఎకోసిస్టమ్‌ను ఒకేచోట ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. మొదటి దశలో టవర్-ఏ, టవర్-బి నిర్మాణాలను 650 పడకల సామర్థ్యంతో చేపట్టి, 2028 అక్టోబర్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రెండో దశలో టవర్-సి నిర్మాణాన్ని 350 పడకల సామర్థ్యంతో మరో రెండేళ్లలో పూర్తి చేస్తారు. హైదరాబాద్‌లోని ఏఐజీ తరహాలోనే ఇక్కడ కూడా 8 సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో పాటు 50కి పైగా వైద్య ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు ప్రత్యేక మాతా శిశు విభాగం కూడా ఉంటుంది.

### పరిశోధన, శిక్షణకు పెద్దపీట

వైద్య సేవలతో పాటు విద్య, పరిశోధనలకు ఏఐజీ పెద్దపీట వేస్తోంది. ఇందులో భాగంగా నర్సింగ్ కళాశాల, సిబ్బందికి హాస్టల్, పారామెడిక్ సిబ్బందికి శిక్షణా కేంద్రం, 500 సీట్ల సామర్థ్యంతో ఆడిటోరియం నిర్మించనున్నారు. క్లినికల్ వ్యవస్థలోనే రీసెర్చ్ ల్యాబ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సెంటర్‌ను ఏర్పాటు చేయనుండటం విశేషం. విజిటింగ్ ఫ్యాకల్టీ, వైద్యుల కోసం వసతితో పాటు రోగుల



సహాయకుల కోసం తక్కువ ఖర్చుతో కూడిన వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తారు. వైద్య రంగంలో 30 ఏళ్లకు పైగా అనుభవం ఉన్న ఏఐజీ, ప్రపంచంలోనే అతిపెద్ద గ్యాస్ట్రోఇంటెస్టైనల్ ఎండోస్కోపీ యూనిట్‌గా గుర్తింపు పొందింది. ఈ ఆసుపత్రి రాకతో విశాఖ హెల్త్‌కేర్ హబ్‌గా మారడమే కాకుండా, ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా సరిహద్దు ప్రాంతాల ప్రజలకు కూడా అత్యున్నత వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ - అసెంబ్లీ మొదలయ్యేలోపు మార్పులు చేర్పులు!

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలోనే ఇప్పటికే 80 శాతానికి పైగా పూర్తయిన పనులను వేగంగా పూర్తి చేయడంతో పాటు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించేందుకు కొందరు మంత్రులు అధికారులకు ఆదేశాలు ఇస్తున్నట్టు తెలుస్తోంది. అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకుంటుందోననే ఉత్కంఠ : ప్రస్తుత కేబినెట్‌లో ఒకరిద్దరు మంత్రులకు ఉద్వాసన పలికే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో ఆమెపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందా అనే ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం మంత్రివర్గంలో రెండు బెర్తులు ఖాళీగా ఉండగా, ఒకరిద్దరు మంత్రులను తప్పిస్తే మరో రెండు స్థానాలు ఖాళీ అయ్యే అవకాశం ఉంది. దీంతో మొత్తం మూడు నుంచి నాలుగు బెర్తులు అందుబాటులోకి వస్తే ఉమ్మడి జిల్లా, సామాజిక సమీకరణాలకు ప్రాధాన్యం ఇస్తూ కొత్త వారికి అవకాశం కల్పించే ఆలోచనలో ముఖ్యమంత్రి ఉన్నట్లు తెలుస్తోంది. ఈ జిల్లాల వారికి ఈసారి అవకాశం : ప్రస్తుతం మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేని ఉమ్మడి రంగారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఈసారి అవకాశం కల్పించే



విషయం పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. స్పీకర్ గడ్డం ప్రసాద్ మంత్రి పదవిపై ఆసక్తి చూపుతుండడంతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కోటాలో కేబినెట్‌లోకి తీసుకుని, స్పీకర్ పదవిని మరో నేతకు అప్పగిస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా సీఎం ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలనే ఆలోచనలో ఉన్నట్లు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే ఏఐసీసీ స్థాయిలో రాజగోపాల్ రెడ్డి పేరు ప్రతిపాదనకు వస్తే సమీకరణాలు మారే అవకాశం ఉందంటున్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ఎన్నికలకు వెళతామని సీఎం పదే పదే చెబుతున్నారు. దీంతో ఆయనకు మంత్రి మండలిలో స్థానం లేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ పేరును పరిశీలించే అవకాశం కూడా ఉందని ప్రచారం జరుగుతోంది. గవర్నర్ కోటాలో 3 స్థానాలు ఖాళీ : ఈ ఏడాది నవంబర్ గవర్నర్ కోటాలో 3 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన ఈరవత్రి అనిల్‌ను ముందుగానే కేబినెట్‌లోకి తీసుకుని, ఆ తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించే అంశాన్ని కూడా సీఎం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు కొండా సురేఖపై చర్యలు తీసుకుంటే ప్రస్తుత ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్నట్లు పార్టీ నేతల్లో చర్చ నడుస్తోంది. స్పీకర్ ప్రసాద్ కుమార్ ను మంత్రి మండలిలోకి తీసుకునేట్లు అయితే స్పీకర్ కుర్చీ ఖాళీ కానుంది. ఆ స్థానాన్ని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్‌కు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది. అంటే కేబినెట్ విస్తరణతో పాటు స్పీకర్ మార్పు, మంత్రుల శాఖల మార్పు, ఒకరిద్దరు మంత్రుల తొలగింపు, కొత్త వారికి అవకాశం ఇలా భారీ స్థాయిలో మార్పులు చేర్పులకు సీఎం రేవంత్‌రెడ్డి కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# ప్రశాంతంగా నీట్ పీజీ పరీక్ష- ఆ ఒక్క చోట మాత్రం పోస్ట్ పోన్

మొదటి పేజీ తరువాయి




విడిగా తెలియజేస్తామని ప్రకటించాయి. రీ షెడ్యూల్ చేసిన పరీక్ష కేంద్రాల్లో దాదాపు 300 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. తమిళనాడు, ఢిల్లీ, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు నగరాల్లోని విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఉన్నత వైద్య కోర్సుల్లో ప్రవేశాలు పొందడం కోసం ఈ పరీక్షను నిర్వహిస్తారు.

### రాజస్థాన్ లో పరీక్షకు విద్యుత్ అంతరాయం

సాంకేతిక సమస్యల కారణంగా పరీక్షకు అంతరాయం కలిగిందని ఆరోపిస్తూ, సీతాపురలోని ఒక పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. "నేను పరీక్ష రాయడానికి ఇక్కడికి వచ్చాను. పరీక్ష మొదలవ్వకముందే సిస్టమ్ పదేపదే ఆగిపోతూ వచ్చింది. రెండు నిమిషాలు పనిచేసి, ఆ తర్వాత ఆగిపోయింది. ఇలా కనీసం 20 సార్లు జరిగింది. కొద్ది సేపటికి పనిచేస్తుందేమోనని అనుకున్నాం. కానీ అది పనిచేయలేదు" అని విష్ణు శర్మ అనే అభ్యర్థి ఆందోళన వ్యక్తం చేశారు. తమ వద్ద భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నప్పుడు, దేశంలోనే అతిపెద్ద పరీక్షల్లో ఒకటైన దీనికి సరైన సదుపాయాలను కల్పించలేరా? అని అభ్యర్థులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దీనికి బాధ్యత వహించడానికి ఎవరూ సిద్ధంగా లేరని, పరీక్షను కేవలం తమ కేంద్రంలోనే మళ్లీ నిర్వహించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేశారు. దీనిని రద్దు చేసి దేశవ్యాప్తంగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

### 'విద్యార్థులకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం'

మరోవైపు, ఈ ఘటనపై పోలీసు అధికారి లలిత్ శర్మ స్పందించారు. "సర్వర్ సరిగ్గా పనిచేయకపోవడం వల్లే పరీక్ష సజావుగా సాగలేదని తెలుస్తోంది. కొందరి కంప్యూటర్లు పనిచేయగా మరికొందరివి పనిచేయకపోవడంతో పరీక్షకు అంతరాయం కలిగింది. పరీక్ష, నిర్వహణ తీరుపై విద్యార్థులు ఆగ్రహంతో ఉన్నారు. ప్రస్తుతం వారితో చర్చిస్తూ, నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ విషయం గురించి పరీక్ష నిర్వహణ సంస్థతో ఉన్నతాధికార స్థాయిలో చర్చలు కూడా జరుగుతున్నాయి" అని తెలిపారు.

### నీట్ యూజీ పేపర్ లీక్ వివాదం

ఇదిలా ఉండగా, 'నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ' (ఎన్ టీఏ) మే 3న పెన్-అండ్-పేపర్ విధానంలో నిర్వహించిన నీట్ యూజీ 2026, పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో రద్దు చేశారు. అనంతరం, జూన్ 21న రీ టెస్ట్ నిర్వహించారు. అయితే పరీక్షల్లో అవకతవకలు జరిగాయని, ఫలితంగా కొంత మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేశారు. అందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) ఆధ్వర్యంలో ఢిల్లీ నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చింది. ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నూతన విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషిని నియమించారు. పరీక్షలో సంస్కరణలు తీసుకొస్తామని ప్రభుత్వం పేర్కొంది. పేపర్ లీక్ లో బాధ్యులను కఠినంగా శిక్షిస్తామని హామీ ఇచ్చింది.

# ప్రముఖ న్యాయకోవిదులను సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమించకపోవడం విచారకరం

## సుప్రీంకోర్టులో జడ్జీల నియామకాలపై న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ కీలక వ్యాఖ్యలు- ప్రముఖ న్యాయకోవిదులను సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించాలని సూచన

ఢిల్లి : సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రముఖ న్యాయకోవిదులను నియమించాలనే వాదనను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ ఆదివారం బలపరిచారు. ఇలా చేయడం వల్ల ప్రతిభావంతులతో సుప్రీంకోర్టు ధర్మాసనం వైవిధ్యభరితంగా మారుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రముఖ న్యాయకోవిదులు న్యాయ నిర్ణయ ప్రక్రియలో పాలుపంచుకునేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 124 (3)(సీ) ప్రకారం ఇటువంటి నియామకానికి వీలున్నప్పటికీ, గత 76 ఏళ్లలో హైకోర్టు న్యాయమూర్తులు లేదా ప్రాక్టీసింగ్ న్యాయవాదులు తప్ప మరెవరూ సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమితులు కాకపోవడం విచారకరమని అన్నారు. దిల్లీలోని నేషనల్ లా యూనివర్శిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థుల 13వ స్నాతకోత్సవ కార్యక్రమంలో జస్టిస్ భూయాన్ ఈ వ్యాఖ్యలు చేశారు.

### రాజ్యాంగ నిర్మాతలు ఆశించింది అదే!

"సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా న్యాయకోవిదుడిని (న్యాయశాస్త్ర నిపుణుడు) నియమించడానికి మన రాజ్యాంగంలో అవకాశం ఉన్నప్పటికీ, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 ఏళ్లు దాటినా ఇప్పటివరకు అటువంటి నియామకం జరగలేదు. ఒక విశిష్ట న్యాయకోవిదుడు కోర్టుకు గొప్ప విలువను తీసుకురాగలరు. తన



పాండిత్యంతో, అత్యున్నత స్థాయిలో నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో గణనీయమైన కృషి చేయగలరు. ప్రముఖ న్యాయకోవిదులు, న్యాయ పండితుల భాగస్వామ్యం సుప్రీంకోర్టు పనితీరుపై కీలక ప్రభావాన్ని చూపుతుంది. అత్యున్నత న్యాయస్థానంలో జడ్జీలుగా న్యాయశాస్త్ర నిపుణులు ఉండాలని రాజ్యాంగ నిర్మాతలు ఆశించారు. అయితే కేంద్ర ప్రభుత్వం లేదా కొలీజియం ఈ అంశాన్ని ఇప్పటివరకు పరిశీలించలేదు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఎంపిక కావడానికి అవసరమైన లోతైన పరిజ్ఞానం భారతీయ న్యాయకోవిదులకు లేదని వారు భావిస్తున్నారు."

### జస్టిస్ ఉజ్జల్ భూయాన్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి
### అదే ఆనవాయితీగా వస్తోంది : జస్టిస్ ఉజ్జల్ భూయాన్

సాధారణంగా హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి లేదా ప్రధాన న్యాయమూర్తిని సుప్రీంకోర్టు జడ్జీగా నియమించడం ఆనవాయితీగా వస్తోందని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పేర్కొన్నారు. కొన్ని సందర్భాల్లో బార్ అసోసియేషన్ నుంచి నేరుగా నియామకాలు జరిగాయని, ఆ నియమకాలు అద్భుతమైన ఫలితాలను ఇచ్చాయని గుర్తు చేసుకున్నారు. అయినప్పటికీ న్యాయకోవిదులు ఎవరూ సుప్రీంకోర్టు జడ్జీలుగా నియమితులు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవేళ న్యాయకోవిదులు సుప్రీంకోర్టులో భాగమై ఉంటే గణనీయమైన కృషి చేయగలిగే అద్భుతమైన మేధావులు న్యాయ రంగంలో ఉండేవారని అభిప్రాయపడ్డారు. "సుప్రీంకోర్టు అత్యున్నత న్యాయ నిర్ణయాధికార సంస్థ మాత్రమే కాదు. అది దేశానికి నైతిక, చట్టపరమైన, రాజ్యాంగపరమైన అంతరాత్మ సంరక్షకురాలు. సుప్రీంకోర్టు సాంకేతిక అంశాలకు అతీతమైనది. ప్రతిభావంతులైన న్యాయమూర్తులతో ధర్మాసనాన్ని వైవిధ్యభరితంగా మార్చడానికే విశిష్ట న్యాయవేత్త అనే నిబంధనను ఏర్పాటు చేశారు. ఒక వ్యక్తిని విశిష్ట న్యాయవేత్తగా గుర్తించడానికి, అతను కోర్టు ముందు న్యాయవాద వృత్తిని చేపట్టాల్సిన అవసరం లేదు. లాయర్లు, జడ్జీలను న్యాయకోవిదులుగా వర్గీకరించగలిగినప్పటికీ, రాజ్యాంగంలోని ఆర్టికల్ 124(3) ప్రకారం ఈ పదాన్ని ఆ రెండు వర్గాలకు మించి విస్తరించాలి. చట్టంలో నైపుణ్యం ఉన్న లేదా చట్ట రంగంలో పరిజ్ఞానం ఉన్న వ్యక్తిని న్యాయకోవిదుడిగా పిలవడానికి అర్హత ఉంటుంది. ఫెడరల్ కోర్టు న్యాయమూర్తిగా నామినేట్ కావడానికి అమెరికా రాజ్యాంగం ప్రకారం కనీసం అధికారిక న్యాయశాస్త్ర డిగ్రీ కూడా అవసరం లేదు. న్యాయ పండితులకు ఆచరణాత్మక అనుభవం కొరవడిందన్న వాదనను అవాస్తవం. అమెరికా, బ్రిటన్, కెనడా, కెన్యా వంటి పలు దేశాల్లో ప్రముఖ న్యాయకోవిదులు రాజ్యాంగ న్యాయస్థానాల జడ్జీలుగా నియమితులవుతున్నారు" అని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పేర్కొన్నారు.

యూనివర్సిటీల గురించి కీలక వ్యాఖ్యలు

ప్రశ్నించే, స్వేచ్ఛగా ఆలోచించే సంస్కృతి విద్యార్థులకు విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లోనే ప్రారంభం కావాలని జస్టిస్ ఉజ్జల్ భూయాన్ అన్నారు. విశ్వవిద్యాలయాలు కేవలం ఒక తరం నుంచి మరొక తరానికి జ్ఞానాన్ని అందించేవిగా మాత్రమే ఉండకూడదని అభిప్రాయపడ్డారు. అవి విద్యార్థులకు స్వతంత్రంగా ఆలోచించడానికి, ప్రశ్నించడానికి సహాయపడాలని తెలిపారు. స్వేచ్ఛను, భిన్నత్వాలను నిజంగా గౌరవించే ప్రజాస్వామ్యాన్ని సమాజం కోరుకుంటే దానికి పునాది విశ్వవిద్యాలయాల్లోనే వేయాలని పేర్కొన్నారు.

నేషనల్ న్యూస్ NATIONAL NEWS రిపోర్టర్

సోమవారం -31- ఆగష్టు- 2026

## భూపాలపల్లిలో దొంగల హల్‌చల్.తాళం వేసిన ఇంట్లో చోరీ.



భూపాల్ పల్లి జిల్లా ఆగస్టు 30, నేషనల్ న్యూస్ రిపోర్టర్. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సుభాష్ కాలనీలో దొంగల బీభత్సం. రాఖీ పౌర్ణమికి ఇళ్లకు తాళాలు వేసి వెళ్లిన కుటుంబం 4 తులాల బంగారం, 20 తులాల వెండి అపహరణ. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనీ సుభాష్ కాలనీలో చోరీ ఘటన కలకలం రేపింది. రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యులు స్వగ్రామాలకు వెళ్లిన సమయంలో దొంగలు ఇంటిని లక్ష్యంగా చేసుకుని చోరీకి పాల్పడ్డారు.దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు.ఇంట్లో ఉన్న నగదు, బంగారు ఆభరణాలు విలువైన వస్తువులను అపహరించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 4 తులాల బంగారం 20 తులాల వెండి 4000 రూపాయల నగదు అపహరణకు గురైనట్లు బాధితులు వెల్లడించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలను సేకరించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలిస్తూ దుండగులను గుర్తించే పనిలో ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## భీమదేవరపల్లి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన.




హనుమకొండ జిల్లా ఆగస్టు 30 నేషనల్ న్యూస్ రిపోర్టర్. హనుమకొండ భీమదేవరపల్లి మండలంలో మంత్రి పొన్నం ప్రభాకర్ విస్తృత పర్యటన. ‘పల్లె పల్లెకు పొన్నం అన్న’ కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో సమీక్షలు. నేడు (30.08.26) పల్లె పల్లెకు పొన్నం అన్న పల్లె - పల్లె లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో పలు గ్రామాల్లో పర్యటించనున్న రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్, ఉదయం 8:00 గంటలకు ముత్తారం గ్రామంలో పర్యటిస్తారు.ఉదయం 9:30 గంటలకు గొల్లపల్లి లో పర్యటిస్తారు. ఉదయం 11:00 గంటలకు ముస్తఫాపూర్ లో పర్యటిస్తారు. మధ్యాహ్నం 12:30 గంటలకు వీరభద్రనగర్ లో పర్యటిస్తారు.మధ్యాహ్నం 3:00 గంటలకు గట్ల నర్సింగాపూర్ లో పర్యటి స్తారు.సాయంత్రం 5:00 గంటలకు బొల్లోనిపల్లి లో పర్యటిస్తారు.

## పాత ఎల్లాపూర్‌లో పోలీసుల కార్డన్ అండ్ సెర్చ్ 68 వాహనాలు సీజ్.



నిర్మల్ జిల్లా ఆగస్టు 30,నేషనల్ న్యూస్ రిపోర్టర్. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలో పోలీసులు కార్డన్ అండ్ సేర్చ్ . పాత ఎల్లాపూర్ గ్రామంలో నిర్మల్ డీఎస్పీ నేతృత్వంలో తెల్లవారుజాము నుంచే పోలీసులు భారీగా రంగంలోకి దిగారు. గ్రామంలోని ప్రతి ఇల్లాన్ని, అనుమానాస్పద ప్రాంతాలను జల్లెడ పట్టారు. తనిఖీల్లో భాగంగా సరైన పత్రాలు, నంబర్ ప్లేట్లు లేని 60 ద్విచక్ర వాహనాలతో పాటు 8 ఆటోలను పోలీసులు సీజ్ చేశారు. వాహనదారులు తప్పనిసరిగా ఆర్సీ, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలను కలిగి ఉండాలని.. లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.మరోవైపు తనిఖీల అనంతరం గ్రామస్తులు, యువతతో పోలీసులు ప్రత్యేకంగా సమావేశమయ్యా రు. ప్రస్తుత సమాజంలో యువతను పట్టి పీడిస్తున్న సైబర్ నేరాలు, గంజాయి మహమ్మారిపై డీఎస్పీ అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో వచ్చే నకిలీ లింకులను క్లిక్ చేయవద్దని, సైబర్ కేటుగాళ్ల బారిన పడి డబ్బులు పోగొట్టుకోవద్దని సూచించారు. అలాగే గంజాయి లాంటి వ్యసనాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును పాడుచేసుకోవద్దని యువతకు హితవు పలికారు. గ్రామంలో ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## మంత్రి కొండా సురేఖపై కాంగ్రెస్ వేటు వేస్తే బీజేపీలోకి ఆహ్వానిం చేందుకు సిద్ధమవుతున్న కమలం నేతలు.



తెలంగాణ, ఆగస్టు 30, నేషనల్ న్యూస్ రిపోర్టర్. తెలంగాణ రాజకీయాల్లో మరో ఆసక్తికర పోరుకు తెరలేస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలు, ముఠా తగదాలను తమకు అనుకూలం గా మలుచుకునేందుకు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. ప్రస్తుతం వరంగల్ జిల్లా రాజకీయాల్లో చక్రం తిప్పుతున్న మంత్రి కొండా సురేఖ చుట్టూ రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ఒకవేళ కాంగ్రెస్ అధిష్టానం సురేఖపై క్రమశిక్షణా వేటు వేస్తే, ఆమెను తమ గూటికి చేర్చుకోవాలని కమలం నాయకత్వం గుట్టుచప్పుడు కాకుండా చక్రం తిప్పుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. పీసీసీ క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక ఆధారంగా మంత్రి కొండా సురేఖను కేబినెట్ నుంచి తప్పించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు జోరందు కున్నాయి. ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్న బీజేపీ అగ్రనాయకత్వం,ఆమెకు ఆహ్వానం పలికేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఢిల్లీ బీజేపీ పెద్దలతో మంచి సంబం ధాలున్న తెలంగాణకు చెందిన ఒక ముగ్గురు ఎంపీల్లో ఒకరు ఇప్పటికే కొండా మురళితో రహస్యంగా సంప్రదింపులు జరుపుతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతోంది. సెప్టెంబరు 3 లేదా 4వ తేదీల్లో కాంగ్రెస్ అధిష్టానం కొండా సురేఖపై తన నిర్ణయాన్ని వెల్లడించే అవకాశముంది. ఒకవేళ సురేఖపై వేటు పడితే... కొండా ఫ్యామిలీ కాంగ్రెస్‌లోనే కొనసాగుతుందా? లేక కమలం తీర్థం పుచ్చుకుని హస్తం పార్టీకి షాక్ ఇస్తుందా? అనేది ఇప్పుడు తీవ్ర ఉత్కంఠగా మారింది. ఉత్తర తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో బీజేపీకి బలమైన పునాదులు ఉన్నాయి. గడిచిన ఎన్నికల్లో ఈ ప్రాంతాల నుంచే ముగ్గురు ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు విజయం సాధించారు. అయితే, ఒకప్పుడు హనుమకొండ, వరంగల్ ప్రాంతాల్లో బీజేపీకి మంచి ఆదరణ ఉన్నప్పటికీ, తెలంగాణ రాష్ట్ర విభజన తర్వాత సరైన మాస్ లీడర్ లేకపోవడంతో ఆ జిల్లాలో పార్టీ గ్రాఫ్ పడిపోయింది. ఇప్పుడు కొండా దంపతుల రూపంలో ఒక బలమైన మాస్ లీడర్‌షిప్‌ను తమ వైపు తిప్పుకోవడం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తిరిగి జెండా పాతాలని బీజేపీ భావి స్తోంది.త్వరలోనే వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో కొండా ఫ్యామిలీని పార్టీలోకి ఆహ్వానించడం వెనుక పెద్ద వ్యూహమే ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తు న్నాయి. కొండా దంపతులకు వరంగల్ నగరంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వర్గం ఓటర్లలో తిరుగులేని ఇమేజ్ ఉంది. కొండా కుటుంబం బీజేపీలో చేరితే, రాబోయే వరంగల్ మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడం సులువవుతుందని బీజేపీ లెక్కలు వేస్తోంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు వాళ్ల సొంత కోటలోనే కోలుకోలేని దెబ్బ తీయవచ్చని భావిస్తోంది. కాంగ్రెస్ అధిష్టానం తీసుకోబోయే ఆ ఒక్క నిర్ణయం తెలంగాణ రాజకీయాల్లో, ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏ రకమైన భూకంపం సృష్టిస్తుందో చూడాలి

## జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీని దేశంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం శీనయ్య.



హైదరాబాద్ జిల్లా, ఆగస్టు 30, నేషనల్ న్యూస్ రిపోర్టర్. జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ ఎన్నికల్లో గెలిపిస్తే పారదర్శకమైన అభివృద్ధి చేస్తానని అధ్యక్ష అభ్యర్థి శీనయ్య ప్రకటన. సొసైటీ బైలాస్ సవరణ, అక్రమాల వెలికితీతపై విలేకరుల సమావేశం.జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ కి జరగబోయే ఎన్నికల లో గెలిపిస్తే అద్భుతమైన అభివృద్ధి చేసి చూపిస్తానంటూ జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ కి జరగబోయే ఎన్నికలలో అధ్యక్ష పదవికి పోటీ చేసే శీనయ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పొట్లూరి శ్రీనివాస్, నడిమిపల్లి దుర్గా స్రవంతి లతో కలిసి మాట్లాడారు.ఎన్నికలు అనగానే చిల్లర రాజకీయాలు చేసి తనపై అవాక్కులు చివాకులు పేలే వ్యక్తులందరూ ఇకనైనా ఇలాంటి చిల్లర వేషాలు మానుకోవాలని హితవు పలికారు.తన జీవితం లో ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఇప్పటివరకు తను నీతితో ఉన్నానని,తమ పానల్ గెలిచాక జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీలో ఇప్పటివరకు జరిగిన అక్రమాలన్నీ వెలికి తీస్తామని అన్నారు. ఇప్పటివరకు అక్రమార్కులు జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ బైలాస్ అన్ని తమకు అనుకూలంగా ఉండే విధంగా రూపొందించుకున్నారని వాటి నన్నింటిని పారదర్శకంగా ఉండే విధంగా అందరి అనుమతితో మార్చి భారతదేశంలోనే జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ ని, క్లబ్ ను నెంబర్ వన్ క్లబ్ గా తీర్చిదిద్దు తామని అన్నారు.

## వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి.




వికారాబాద్ జిల్లా,ఆగస్టు 30, నేస్తం న్యూస్ రిపోర్టర్. ఆదివారం స్థానిక వికారాబాద్ రైల్వే స్టేషన్‌లో కొనసాగుతున్న ఆధునీకరణ పనులను కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి పరిశీలిం చారు. స్టేషన్ అభివృద్ధి పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా పనులను నాణ్యతా ప్రమాణాల తో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణతో పాటు తెలంగాణలోనే 42 రైల్వే స్టేషన్ లు ఏకకాలంలో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి ఆధ్వర్యంలో కవచ్ టెక్నాలజీ ద్వారా ప్రమాదా ల నివారణకు దోహదపడుతుం దన్నారు.బుల్లెట్ ట్రైన్ మన తెలంగాణకు వస్తే దేశంలోనే ప్రథమ స్థానంలో తెలంగాణ నిలుస్తుందన్నారు. బుల్లెట్ ట్రైన్ నడవడం ద్వారా ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా నివారించ వచ్చు అన్నారు. వికారాబాద్ రైల్వే స్టేషన్ 27 కోట్ల తో అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు.వికారాబాద్ రైల్వే స్టేషన్ నుండి ప్రయాణి కులు ఎటువంటి ఆటంకాలు లేకుండా సజావుగా ప్రయాణించ గలుగుతారన్నారు. వికారాబాద్ స్టేషన్ లో ఫోర్ విల్లర్ పార్కింకిం గ్ 50కి పెంచడం జరిగిందన్నా రు.టు వీలర్ పార్కింకింగ్ 150కి పెంచడం జరిగిందన్నారు. రైల్వే స్టేషన్లో ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్.2 లిఫ్టులు. మరియు క్యాంటీన్ దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు.ఈ సంవత్సరం చివరి వరకు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అండర్ బ్రిడ్జి సమస్యలు తొలగించడం కొరకు ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి తో కలిసి సెంట్రల్ రైల్వే మినిస్టర్ గారితో సమస్య పరిష్కరిస్తామన్నారు.అతి తక్కువ కాలంలోనే నేషనల్ హైవే పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. ప్రయాణికులకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. రైల్వే మౌలిక వసతుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, తెలంగాణలో రైల్వే రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టి విటీ ఎంతో కీలకమని, ఆధునీ కరణ పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, రైల్వే డివిజనల్ మేనేజర్ సికింద్రాబాద్ ఆర్. గోపాలకృష్ణ, అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, బిజెపి రాష్ట్ర సెల్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, రమేష్, కేయస్.రత్నం, ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, అధికారులు, పాల్గొన్నారు.

# ఎలుకతుర్తి మండలం ఇందిరా నగర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం మంత్రి పొన్నం

హనుమకొండ జిల్లా, ఆగస్టు 30, నేషనల్ న్యూస్ రిపోర్టర్. హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలంలోని ఇందిరా నగర్ గ్రామాన్ని ఎలకతుర్తి మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందు కు కృషి చేస్తానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన” కార్యక్రమంలో భాగంగా శనివారం ఇందిరా నగర్ గ్రామంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల సమక్షంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామ సమస్యలు, వ్యక్తిగత సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఇందిరా నగర్ గ్రామ ప్రగతి నివేదిక,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇందిరా నగర్ గ్రామంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా పెద్ద ఎత్తున లబ్ధి చేకూరిందని మంత్రి తెలిపారు. 44 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, చాలావరకు నిర్మాణాలు విధంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు.గత ప్రభుత్వంలో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో జరగకపోవడంతో కొన్ని సమస్యలు పేరుకుపోయాయని, ఇకపై సంక్షేమం, అభివృద్ధి రెండూ ప్రతి అర్హ కుటుంబానికి సమానంగా అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాల ని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, గ్రామపంచాయతీ భవనం, మహిళా సంఘ భవనం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలిజలసిరి పథకం కింద ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకో వాలని మంత్రి ప్రజలకు సూచిం చారు. ఒక్కో ఇంకుడు గుంతకు ప్రభుత్వం రూ. 6,500, పొలం కుంటకు రూ. 1.30 లక్షలు అంది స్తుందని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితు లు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల సాగు పై దృష్టి పెట్టాలని, ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలు ఉంటే తన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకో వాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని, గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. పాఠశాలలకు అవసరమైన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.యువత మొబైల్ ఫోన్లకు బానిసలు కాకుండా క్రీడా మైదానాలకు వెళ్లాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. వాలీబాల్, కబడ్డీతో పాటు ఇతర క్రీడల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహించేందుకు జాతీయ స్థాయి కబడ్డీ క్రీడాకారు డు కృష్ణను నియమించామని, గ్రామంలో క్రీడా సామగ్రిని అందిం చినట్లు తెలిపారు. క్రీడల్లో రాణి స్తే మంచి గుర్తింపు రావడంతో పాటు, క్రీడా సర్టిఫికెట్ల ద్వారా ఇండియన్ ఆర్మీ, పోలీస్ శాఖ వంటి రంగాల్లో ఉద్యోగ అవకాశా లు లభించే అవకాశం ఉంటుం దని మంత్రి వివరించారు.




### ఇటీవల హుస్నాబాద్ మినీ స్టేడియంలో కబడ్డీ అకాడమీ ఏర్పాటు చేశామని తెలిపారు.

మహిళా సంఘాల ఆర్థిక బలో పేతమే లక్ష్యంమహిళా సంఘాల కు ప్రభుత్వం వడ్డీలేని రుణాలు అందిస్తోందని, వాటిని సద్విని యోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికం గా ఎదగాలని మంత్రి అన్నారు. మహిళా సంఘాల సభ్యులు తమ ఆర్థిక స్థితిని మెరుగుపరు చుకునేలా రుణ పరిమితులను రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షల వరకు పెంచుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు.మహిళా సంఘాలు బలపడితే గ్రామ ఆర్థిక వ్యవస్థ కూడా బలపడుతుందని అన్నారు.ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద ఇంటిపై సోలార్ విద్యుత్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటే 3 కిలోవాట్లకు రూ. 78 వేల వరకు సబ్సిడీ లభిస్తుందని మంత్రి తెలిపారు. ఇంటికి అవసరమైన విద్యుత్‌ను వినియోగించుకుని మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించుకునే అవకాశం ఉందని వివరించారు.గతంలో రేషన్ కార్డుల కోసం ప్రజలు సంవత్సరాల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేదని, ప్రజాపాలనలో అర్హులైన వారికి రేషన్ కార్డులు అందిస్తున్నామని మంత్రి తెలిపారు.మీ సమస్య నా సమస్య. మీ గ్రామ అభివృద్ధి నా బాధ్యత”గ్రామంలో ఉన్న సమస్యలను సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తన దృష్టికి తీసుకురావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. సంబం ధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గ్రామ అభివృద్ధి ఒక్కరి వల్ల సాధ్యం కాదు. ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాలు, యువత, గ్రామ ప్రజలు అందరూ కలిసి పనిచేసినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. నా నియోజకవర్గంలోని ప్రతి గ్రామం అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం అభివృద్ధి చెందినట్లు భావిస్తాను. ఏ గ్రామం పట్లా వివక్ష లేకుండా సమానంగా అభివృద్ధి కార్యక్ర మాలు చేపడతాం” అని మంత్రి స్పష్టం చేశారు.ఈ 32 నెలల ప్రజా ప్రభుత్వ కాలంలో చేపట్టిన అభివృద్ధిని కొనసాగిస్తూ, రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్ర మాలను ఇందిరా నగర్ గ్రామానికి తీసుకురావడానికి కృషి చేస్తానని తెలిపారు.మీ సమస్య నా సమస్య.మీ గ్రామ అభివృద్ధి నా బాధ్యత.మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యత.” అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ఈ కార్యక్ర మంలో జడ్పీ సీఈవో గురవ య్య, జిల్లా, మండల స్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పూర్తయ్యాయి. త్వరలో రెండో దశలో మరిన్ని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కానున్నాయి. 96 మందికి పెన్షన్లు అందుతున్నాయి. వీటి కోసం రూ. 6.32 లక్షలు విడుద ల చేస్తున్నారు.గృహ జ్యోతి పథకం ద్వారా 66 కుటుంబాల కు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తూ రూ. 10.08 లక్షల లబ్ధి చేకూరింది. మహా లక్ష్మి గ్యాస్ సబ్సిడీ ద్వారా 15 కుటుంబాలకు రూ. 7.27 లక్షలు విడుదలయ్యాయి. 20 మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల కింద రూ. 10.09 లక్షలు విడుదలయ్యాయి. 41 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ కింద రూ. 6.20 కోట్ల రుణాలు అందాయి.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు మూడు మహిళా సంఘాలకు 300 స్టీల్ బ్యాంక్ కిట్లు, 13 రకాల వస్తువులతో అందించారు. 52 మంది రైతులకు రూ. 37.61 లక్షల రైతు రుణమాఫీ లబ్ధి చేకూరింది. 235 మంది రైతులకు రైతు భరోసా కింద రూ. 93.04 లక్షలు అందాయి. మంది రైతులకు సన్న వడ్ల బోనస్ కింద రూ. 10.57 లక్షలు విడుదలయ్యాయి. 6 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులు అందించారు. గ్రామంలో 69 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశారు. 382 రేషన్ కార్డులకు సన్నబియ్యం పంపిణీ జరుగుతోంది.ఇందిరా నగర్ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతఇందిరా నగర్ గ్రామం ఇందిరా గాంధీ పేరు మీద ఏర్పడిన గ్రామం కావడం తనకు ప్రత్యేక గౌరవంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గ్రామ ప్రజలు కోరిన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుం టామని అన్నారు.ప్లాస్టిక్‌కు దూరంగా.స్టీల్ బ్యాంక్‌ను వినియోగించాలి,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి గ్రామాల్లో స్టీల్ బ్యాంక్‌లను విస్తృతంగా వినియోగించాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వల్ల ఆరోగ్యానికి హాని కలిగే అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా క్యాన్సర్ వంటి వ్యాధుల విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంద న్నారు.ఇందిరా నగర్‌లో మూడు మహిళా సంఘాలకు 300 స్టీల్ బ్యాంక్ కిట్లు, 13 రకాల వస్తువులతో అందించామని, హోటళ్లకు ఒక్కొక్కటికి 100 స్టీల్ గ్లాసులు అందించినట్లు మంత్రి తెలిపారు.అర్హులందరికీ పెన్షన్లుఈ నెల 31వ తేదీ వరకు పెన్షన్ల దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుం దని మంత్రి తెలిపారు. వితంతు వులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, ఎ×ఎ బాధితులు తదితర అర్హులు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందని కుటుంబాల వివరాలను అధికారులు సేకరించి, వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పిల్లల ఆరోగ్యం, విద్యపై ప్రత్యేక శ్రద్ధ,14--15 సంవత్సరాల వయసు గల బాలికలకు గర్భాశయ క్యాన్సర్ నివారణకు అందుబాటులో ఉన్న టీకాలను వేయించాలని మంత్రి సూచించారు. అంగన్వాడీ కేంద్రాల సేవలను

నేషనల్ న్యూస్ NATIONAL NEWS REPORTER రిపోర్టర్
సోమవారం -31- ఆగష్టు- 2026

## వందల కోట్ల రూపాయల ఆస్తులను వెనకేసిన మహిళా తహసీల్దార్ ఏసీబీ ఉన్నతాధికారుల ప్రసన్నం కోసం ముమ్మర ప్రయత్నాలు.




హైదరాబాద్ జిల్లా, ఆగస్టు 30, నేషనల్ న్యూస్ రిపోర్టర్. హైదరాబాద్ వందల కోట్ల రూపాయల ఆస్తులను వెనకేసిన మహిళా తహసీల్దార్ ఏసీబీ ఉన్నతాధికారుల ప్రసన్నం కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అక్రమ సంపాదనను సక్రమంగా చూపించుకోవడానికి మరోవైపు చార్టెర్డ్ అకౌంటెంట్ల చుట్టూ తిరుగుతున్నట్లు సమాచారం. తనపై ఫిర్యాదులు అందాయన్న సమాచారం తెలుసుకున్న ఆ అధికారిణి.. దాడుల భయంతో విధులకు హాజరుకాకపోవడం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. హైదరాబాద్‌లోని ఖరీదైన ప్రాంతానికి తహస్దీలార్‌గా పనిచేస్తున్న సదరు అధికారిణి స్టార్ హోటళ్లలోనే సెటిల్‌మెంట్లు చేసే వారన్న ప్రచారం ఉంది. ఇందుకోసం ఒక ప్రైవేటు బృందాన్ని సైతం ఆమె ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. తన ప్రైవేట్ బృందం, మరో జిల్లాలోని జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారిని వెంట పెట్టుకుని స్టార్ హోటళ్లలో బుక్ చేసిన గదికి వెళ్లి.. ఫైళ్లను క్లియర్ చేసే వారని తెలుస్తోంది. ఇటీవల ఒక మాజీ పోలీసు అధికారికి సంబంధిం చిన భూ సమస్య విషయం లోనూ ఆమె పెద్ద మొత్తంలో డబ్బు డిమాండ్ చేసినట్లు తెలుస్తుంది,దాంతో సదరు రిటైర్డ్ ఐపీఎస్ ఈ లంచావతారం గురించి స్వయంగా ఏసీబీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. తహస్దీలార్ అక్రమాలపై విజిలెన్స్ విభాగానికీ భారీగానే ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. తనపై ఏసీబీకి సైతం ఫిర్యాదులు వెళ్లిన విషయాన్ని పసిగట్టిన సదరు అధికారిణి.. ఈ సమస్య నుంచి బయటపడటానికి నెల రోజులుగా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇటీవలే సదరు అధికారిణి కుమారుడి వివాహం కాగా, సెలవు పూర్తయినా ఆమె విధుల్లో చేరకపోవడం హాట్ టాపిక్‌గా మారింది. ఖరీదైన ప్రాంతం లో పోస్టింగ్ తర్వాత అనేక వివాదస్పద ఫైళ్లను ఆమె క్లియర్ చేశారని, ఈ క్రమంలో అందినంత దండుకున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

## శాసనమండలి సభ్యుడు మీర్జా రహ్మత్ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించిన మజ్లిస్.



హైదరాబాద్ జిల్లా, ఆగస్టు 30, నేషనల్ న్యూస్ రిపోర్టర్. హైదరాబాద్ శాసనమండలి సభ్యుడు మీర్జా రహ్మత్ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరిస్తున్నట్లు మజ్లిస్ ప్రకటించింది. తక్షణమే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని ఆయన్ను ఆదేశించింది. ఈ మేరకు ఆ పార్టీ సంయుక్త కార్యదర్శి ఎస్ఏ హుస్సేన్ అన్వర్ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. అత్తాపూర్‌లో ఒక బాలికతో మీర్జా రహ్మత్ బేగ్ శృంగారం చేస్తుండగా, స్థానికులు గమనించి చితకబాదారంటూ ఓ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఈ వ్యవహారం వెలుగులోకి రాగానే రహ్మత్ బేగ్ హుటాహుటిన ఉమ్రాకు వెళ్లినట్లు సమాచారం. ఈ వీడియోను కొందరు నాయకులు మజ్లిస్ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి పంపించగా. ఆయన పార్టీ వర్గాలతో విచారణ చేయించినట్లు తెలుస్తోంది. విచారణలో మీర్జా రహ్మత్ బేగ్ అనుచిత చర్యలకు పాల్పడ్డారని తేలడంతో రహ్మత్ బేగ్‌ను ఉమ్రా నుంచి వెనక్కి పిలిపించారు. పార్టీ నుంచి బహిష్కరించి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన మీర్జా రహ్మత్‌బేగ్ 2023లో స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఎన్నికవగా, ఆయన పదవీకాలం 2029 వరకు ఉంది. చార్మినార్ మాజీ ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రీ వద్ద డ్రైవర్‌గా పనిచేసిన మీర్జా రహ్మత్ బేగ్.. అంచెలంచెలుగా పార్టీలో ఎదిగారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాజేంద్రనగర్ అభ్యర్థిగా మజ్లిస్ తరఫున పోటీ చేశారు. దూకుడు కలిగిన నేతగా గుర్తింపు పొందిన బేగ్... భూకబ్జాలు, సెటిల్మెంట్లు చేసేవారన్న ఫిర్యాదులు సైతం ఉన్నాయి. మీర్జా రహ్మత్ బేగ్‌ను పార్టీ నుంచి బహిష్కరించి, పదవికి రాజీనామా చేయాలని ఆదేశాలు జారీ అయినా.. ఆ విషయం గురించి పార్టీ నాయకులు ఎక్కడా నోరు విప్పడం లేదు. కాగా, ఘటనకు సంబంధించి బేగ్‌తో పాటు పార్టీకి చెందిన ఓ ఎమ్మెల్యే, ఓ కార్పొరేటర్‌పైనా ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారిపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. కాగా, బాలిక పట్ల ఎమ్మెల్సీ మీర్జా రహ్మత్ బేగ్ అసభ్యంగా ప్రవర్తించారంటూ తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని అత్తాపూర్ ఇన్‌స్పెక్టర్ సీతయ్య తెలిపారు. మీర్జా రహ్మత్ బేగ్‌పై కొందరు దాడి చేశారన్న ప్రచారం గురించి ప్రశ్నించగా.. తనకు తెలియదని జవాబు ఇచ్చారు. మైనర్ బాలిక పట్ల అసభ్యకరం గా ప్రవర్తించారని తెలిసీ రహ్మత్‌బేగ్‌ను కాపాడేందుకు మజ్లిస్ అధిష్ఠానం ఉమ్రాకు పంపిందని, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కారణం చెప్పకుండా పార్టీ నుంచి తొలగించిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు హిమాయత్‌నగర్‌లో ఓ భూవివాదానికి సంబంధించి రహ్మత్ బేగ్ పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నారని, అందుకే పార్టీ నుంచి బహిష్క రించారని చెప్పుకొంటున్నారు. లండన్‌లో జరిగిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ కుమార్తె వివాహానికి సంబంధించిన వీడియోలు బయటకు రావడం లో మీర్జా పాత్ర ఉందని, బహి ష్కరణకు ఇదీ ఓ కారణమన్న వాదన వినిపిస్తోంది,రహ్మత్ బేగ్‌ను మజ్లిస్ నుంచి ఎందుకు బహిష్కరించారో అసదుద్దీన్ చెప్పాలని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్ చేశారు. సోషల్‌మీడియాలో మీర్జారహ్మత్ బేగ్ గురించి వస్తున్న వీడియోలు నిజమా? కాదా? అనేది అసదుద్దీన్ చెప్పాలని శివసేన తెలంగాణ అధ్యక్షుడు శివాజీ డిమాండ్ చేశారు. మహిళల ఆత్మగౌరవం గురించి మాట్లాడే ఒవైసీ.. వెంటనే తన ఎంపీ పదవికి రాజీనామా చేయాలని సూచించారు.

## రాఘవపట్నం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం...



జగిత్యాల జిల్లా, ఆగస్టు 30, నేషనల్ న్యూస్ రిపోర్టర్; జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ ఆధ్వర్యంలో, శ్రీ లక్ష్మి హాస్పిటల్ డాక్టర్ సంతోష్ సహకారంతో గ్రామపంచాయతీ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో మోకాళ్ల నొప్పులు, వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు, నరాల సంబంధిత సమస్యలు తదితర ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరవేణి రవి, మాజీ సర్పంచ్ బుర్ర తిరుపతి గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు కాసారపు ప్రవీణ్ గౌడ్, కొలకని రాజయ్య, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సహకరించిన శ్రీ లక్ష్మి హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కి సర్పంచ్ కాసారపు భవాని అరవింద్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## రెడ్డి నిరసన దీక్షను విజయవంతం చేయాలి...




జగిత్యాల జిల్లా, ఆగస్టు 30, నేషనల్ న్యూస్ రిపోర్టర్;రైతుల అకాల మరణంతో వారి కుటుంబాలకు ఆర్థికంగా చేయూతనిచ్చే రైతు బీమా పథకాన్ని ప్రభుత్వం కొనసాగించాలని కోరుతూ రాష్ట్ర రెడ్డి సంఘాలు సెప్టెంబర్ 8వ తేదీన హైదరాబాదులోని ఇందిరా పార్కు వద్ద నిరసన దీక్షకు పిలుపునిచ్చాయి. వీటితో పాటు 1000 కోట్లతో వెంటనే రెడ్డి కార్పొరేషన్ పాలకవర్గాన్ని వెంటనే ఏర్పాటు చేస్తూ హైదరాబాదులో రెడ్డి హాస్టల్ కొరకు బుద్వేల్ లో కేటాయించిన 15 ఎకరాల స్థలాన్ని అక్కడే కొనసాగించాలని, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను అన్ని విభాగాలలో అమలు చేయాలని కోరుతూ దీక్షకు పిలుపునిచ్చాయి. ఇందుకు సంబంధించి జగిత్యాల జిల్లా రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో వివిధ మండలాల నుండి వచ్చిన రెడ్డి ప్రతినిధులచే పోస్టర్ ఆవిష్కరణ ధరూరులోని రెడ్డి ఫంక్షన్ హాల్ కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు నేరెళ్ళ భూమారెడ్డి, జిల్లా అధ్యక్షులు గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, రెడ్డి జన సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పెర వెంకట రెడ్డిలతో పాటు అన్నెడ మనోహర్ రెడ్డి, కొత్తపేట గంగారెడ్డి, గూడ రమేష్ రెడ్డి, కాటిపెల్లి మునీందర్ రెడ్డి, బద్దం లింగారెడ్డి, ఎడమల సతీష్ రెడ్డి, ఎడమల రాంరెడ్డి, గడ్డం దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## : కుప్పం పీఈఎస్ఐఎంఎస్ఆర్‌లో ఘనంగా జోనల్ సీమె

### మార్ఫాలజీ నుంచి మాలిక్యూల్స్ వరకు ఆధునిక వైద్య విధానాలపై నిపుణుల అవగాహన




కుప్పం: ఆగస్టు 30 (నేషనల్ న్యూస్ రిపోర్టర్) కుప్పంలోని పీఈఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ వైద్య కళాశాలలో డాక్టర్ ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ విజయవాడ ఆధ్వర్యంలో జోన్--3 జోనల్ సీమెను ఆదివారం ఘనంగా నిర్వహించారు. 'పాథాలజీ పనోరమా: మార్ఫాలజీ నుంచి మాలిక్యూల్స్ వరకు' అనే అంశంతో నిర్వహించిన ఈ సదస్సు కళాశాల భవనంలోని లెక్చర్ హాల్--1లో జరిగింది. కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ (అడ్మినిస్ట్రేషన్) డాక్టర్ అనిల్ కుమార్ టీ., వైస్ ప్రిన్సిపాల్ (అకడమిక్స్) డాక్టర్ వీఎస్ఎస్ఆర్ ర్యాలీ, వైద్య పర్యవేక్షకులు డాక్టర్ సుబ్రమణ్య ఎన్‌కే ప్రారంభించారు. జోన్--3 పరిధిలోని వివిధ వైద్య కళాశాలలతో



పాటు పొరుగు రాష్ట్రాల నుంచి వైద్యులు, వైద్య విద్యార్థులు, పీజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సీమెకు 390 మందికి పైగా ప్రతినిధులు నమోదు చేసుకున్నారు. అనంతపురం, కర్నూలు, నంద్యాల, తిరుపతి, బెంగళూరు, దావణగెరె, చెన్నై తదితర ప్రాంతాల నుంచి ప్రతినిధులు హాజరై శాస్త్రీయ చర్చల్లో పాల్గొన్నారు. దీంతో సదస్సు వైద్య రంగానికి చెందిన నిపుణులు, విద్యార్థుల సమ్మేళనంగా మారింది. కార్యక్రమంలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పలువురు పాథాలజీ నిపుణులు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. దావణగెరెకు చెందిన జేజేఎంఎంసీ పాథాలజీ ప్రొఫెసర్, 2026 పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ సురేష్ హనగవాడిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఆయన సదస్సులో ప్రధాన వక్తగా పాల్గొన్నారు. చెన్నై ప్రభుత్వ కిల్పాక్ వైద్య కళాశాల పాథాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యోగాంబాల్ ఎం., సేవితా వైద్య కళాశాల ప్రొఫెసర్, అకడమిక్ విభాగాధిపతి డాక్టర్ సోంటి సులోచన, యెనెపోయా వైద్య కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్, మాలిక్యులర్ పాథాలజిస్ట్ డాక్టర్ మదన్ కె. తదితరులు వివిధ అంశాలపై ప్రసంగించారు. వారి ప్రసంగాలకు విశేష స్పందన లభించింది. సదస్సు సందర్భంగా నిర్వాహక అధ్యక్షుడు, పాథాలజీ విభాగం ప్రొఫెసర్, అధిపతి డాక్టర్ రామస్వామి ఏఎస్ మాట్లాడుతూ సంప్రదాయ హిస్టోపాథాలజీ విధానాలను ఆధునిక మాలిక్యులర్ వైద్య అనువర్తనాలతో అనుసంధానం చేయడమే సీమె ప్రధాన ఉద్దేశమన్నారు. భవిష్యత్తులో వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా వైద్య చికిత్స అందించడంలో మాలిక్యులర్ పాథాలజీ కీలక పాత్ర పోషించనుందని తెలిపారు. ఈ సదస్సుకు డాక్టర్ శోభిత డి., డాక్టర్ జనని ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా సమన్వయం చేశారు. జోనల్ సీమె కోఆర్డినేటర్‌గా కర్నూలు వైద్య కళాశాల పాథాలజీ విభాగాధిపతి డాక్టర్ బాలేశ్వరి బి., పరిశీలకుడిగా పీఈఎస్ఐఎంఎస్ఆర్‌కు చెందిన డాక్టర్ బసవరాజ్ పి. వ్యవహరించారు. సదస్సులో పాల్గొన్న వైద్యులకు రెండు ఏపీఎంసీ క్రెడిట్ అవర్స్ లభించాయి.

## కుప్పం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఎమ్మెల్సీ భరత్‌కు ఆహ్వానం



కుప్పం: ఆగస్టు 30 (నేషనల్ న్యూస్ రిపోర్టర్) కుప్పం పట్టణంలో సెప్టెంబర్ 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ వైసీపీ అధ్యక్షుడు భరత్‌ను ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక అతిథిగా ఆహ్వానించారు. త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి--ఇందూ జ్ఞాన వేదిక కుప్పం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో ఈ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కుప్పం ప్యాలెస్ రోడ్డులోని జమీందార్ బంగళా వద్ద ఏడు రోజులపాటు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. సెప్టెంబర్ 4న ప్రారంభమయ్యే వేడుకలు 10వ తేదీ వరకు కొనసాగనున్నాయి. చివరి రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు శ్రీకృష్ణుడి ఉత్సవ విగ్రహంతో పట్టణంలో ఘనంగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ భరత్‌ను కలిసి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసి ప్రత్యేక అతిథిగా హాజరుకావాలని కోరారు. ఆహ్వానాన్ని స్వీకరించిన భరత్ వేడుకలకు సంతోషంగా హాజరవుతానని తెలిపినట్లు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం ఆయన కార్యాలయ సిబ్బంది, అనుచరులను కూడా కార్యక్రమానికి ఆహ్వానించారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి--ఇందూ జ్ఞాన వేదిక కుప్పం కమిటీ అధ్యక్షుడు కృష్ణతో పాటు ప్రకాష్, శరవణ, దేవరాజు, రాజ్‌కుమార్, రాము, నాగరాజు, చందు, ఇందిరా, రాధా, బిందు, మైత్రి తదితరులు పాల్గొన్నారు. వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## భీమేశ్వర స్వామి ఆలయ కల్యాణ మండలానికి శంకుస్థాపన.





భీమవరం ఆగస్టు 30 నేషనల్ న్యూస్ రిపోర్టర్.భీమవరం ; చరిత్ర కలిగిన భీమవరం శ్రీభీమేశ్వర స్వామి దేవస్థానంలో కళ్యాణ మండపానికి విశ్రాంత మండప నిర్మాణానికి ఆదివారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు), రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కోటికలపూడి గోవిందరావు శంకుస్థాపన చేశారు. దాతలు భక్తులు దేవదాయ ధర్మాదాయ శాఖ సహకారంతో నిర్మాణ పనులను చేపట్టడం శుభపరిణమని అన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో, చైర్మన్ పాలకవర్గ సభ్యులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.



## పేదలకు కంటి వెలుగు ప్రసాదిస్తున్న సాయి మాతా సేవా ట్రస్ట్



కుప్పం: ఆగస్టు 30 (నేషనల్ న్యూస్ రిపోర్టర్) కుప్పం పేద ప్రజలకు కంటి చూపును ప్రసాదించడమే లక్ష్యంగా సాయి మాతా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ శాఖ సహకారంతో చెన్నై శంకర్ నేత్రాలయ వైద్యులచే నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 125 మందికి పైగా కంటి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించారు. ఆపరేషన్లు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొని ఆపరేషన్లు చేయించుకున్న వారికి కంటి అద్దాలను తన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గంలోని పేద ప్రజల్లో కంటి చూపు సమస్యతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి, అనంతరం అవసరమైన వారికి కంటి అద్దాలను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. కంటి చూపు సరిగా లేకపోవడం వల్ల వృద్ధులు, పేదలు తమ రోజువారీ పనులు చేసుకోవడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాంటి వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించి తిరిగి చూపును అందించడం ఎంతో గొప్ప సేవా కార్యక్రమమని అన్నారు. కంటి చూపు లేని వారికి వెలుగును ప్రసాదించడం పుణ్యకార్యమని, ఆర్థికంగా వెనుకబడిన వారికి వైద్య సేవలను ఉచితంగా అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజలకు నిరంతరం కంటి వైద్య సేవలు అందిస్తూ, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తున్న సాయి మాతా సేవా ట్రస్ట్ సేవలను శ్రీకాంత్ అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు. శంకర్ నేత్రాలయ వైద్యుల సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా కంటి సమస్యలతో బాధపడుతున్న పేదలకు ఎంతో ప్రయోజనం చేకూరిందని నిర్వాహకులు తెలిపారు. ఉచిత ఆపరేషన్లతో పాటు కంటి అద్దాలను కూడా అందించడం వల్ల లబ్ధిదారులకు మరింత ఉపయోగకరంగా మారిందన్నారు. కంటి ఆపరేషన్లు చేయించుకున్న పలువురు పేదలు శ్రీకాంత్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఉచితంగా వైద్య సేవలు అందించి, కంటి చూపును మెరుగుపరిచేందుకు సహకరించిన సాయి మాతా సేవా ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ శాఖ, శంకర్ నేత్రాలయ వైద్య బృందానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



# కొండా సురేఖ ఇంటికె 3తర్వాత మంత్రివర్గ పున ర్వవస్థీకరణ

తెలంగాణ, ఆగస్టు 30, నేషనల్ న్యూస్ రిపోర్టర. తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయ వేడి మరింత పెరుగుతోంది. ఓవైపు మంత్రి కొండా సురేఖ వ్యవహారం క్రమశిక్షణ కమిటీ నుంచి ఏఐసీసీ వద్దకు చేరి ఉత్కంఠ రేపుతుండగా, మరోవైపు పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తవు తున్న నేపథ్యంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది.తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయ వేడి మరింత పెరుగుతోంది. ఓవైపు మంత్రి కొండా సురేఖ వ్యవహారం క్రమశిక్షణ కమిటీ నుంచి ఏఐసీసీ వద్దకు చేరి ఉత్కంఠ రేపుతుం డగా, మరోవైపు పార్టీ అధికారం లోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్త వుతున్న డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్‌ను ఢిల్లీకి పిలిపిస్తుండడంతో కేవలం కొండా సురేఖపై చర్యల విషయం లో నిర్ణయం తీసుకోవడానికేనా? లేక మొత్తంగా మంత్రివర్గంలో మార్పులు, పార్టీ వ్యవహారాలపై సమగ్ర చర్చ కోసమా? అన్న చర్చ కాంగ్రెస్ వర్గాల్లో జరుగు తోంది.కొండా సురేఖపై కఠిన నిర్ణయం తీసుకుని, మంత్రివర్గం నుంచి ఆమెను తప్పిస్తే.ఖాళీ అయ్యే స్థానాన్ని ఎవరితో భర్తీ చేయాలన్నది కూడా ఢిల్లీలో చర్చకు వచ్చే అవకాశం ఉందం టున్నారు. పునర్వ్యవస్థీకరణలో భాగంగా టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలన్న ప్రతిపాదనలు గతం నుంచే వినిపిస్తున్నాయి. అయితే తెరతీశాయి. "రాత్రింబవళ్లూ కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చాం. గౌరవించి మంత్రి పదవులు ఇస్తే.. ఇంట్లో ఉన్న పిల్లలతో ఇష్టం వచ్చినట్లు తిట్టిస్తారా? దేనికైనా ఒక పరిమితి, హద్దు ఉంటుంది కదా! పిల్లలతో ఇష్టం వచ్చినట్లు తిట్టిస్తే ఊరుకుంటా మా? అసలు పార్టీకి, ప్రభుత్వా నికి సొంత నేతలే ఇస్తున్న సంకేతమేంటి?" అంటూ సీఎం రేవంత్ ఆవేదన వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఈ వ్యాఖ్యలు కాంగట?్రస్‌లో ఇప్పుడు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నా యి. ఎందుకంటే.కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్య లపై రేవంత్‌రెడ్డి ఇప్పటివరకు బహిరంగంగా పెద్దగా




నేపథ్యంలో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ పరిణా మాల నేపథ్యంలో సెప్టెంబరు 3న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్ర మార్క, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్‌ను ఢిల్లీకి రావాల్సిందిగా అధిష్ఠానం కోరినట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. విదేశీ పర్యటనలో ఉన్న ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌చార్జి కేసీ వేణుగోపాల్ సెప్టెంబరు 1న ఢిల్లీకి తిరిగి రానున్నట్లు, అనంతరం ఈ వ్యవహారాలపై దృష్టి పెట్టనున్నట్లు సమాచారం. మూడో తేదీన జరగనున్న చర్చల్లో కొండా సురేఖ వ్యవహారంతోపాటు మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై కూడా కీలక నిర్ణయాల దిశగా కసరత్తు జరగవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొండా సురేఖవివాదానికి సంబంధించి టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నివేదిక ఇప్పటికే ఏఐసీసీకి చేరింది. దీనిపై అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అయినా.. సీఎం, మహేశ్‌గౌడ్‌కు మంత్రి పదవి ఇస్తే.. పీసీసీ అధ్యక్ష పదవి ఎవరికి అనే చర్చ కూడా పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ఎస్టీ, బీసీల్లో ఒకరికి ఈ పదవి దక్కవచ్చని, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్‌ల పేర్లు చర్చల్లో ఉన్నాయని సమాచారం. మరోవైపు ఇంకో మంత్రిని కూడా తొలగిస్తారని, ఆ స్థానంలో మరొకరిని తీసుకుంటారనే అభిప్రాయమూ ఉంది. అదే సమయంలో మంత్రుల శాఖలు కూడా మారతాయి. అయితే ఇదంతా ఒకేసారి జరిగిపో తుందా? లేదంటే ముందు కొండా సురేఖ వ్యవహారం తేల్చి.ఆ తర్వాత పున ర్వ్యవస్థీకరణకు వెళ్తారా? అన్నది మూడో తేదీన స్పష్టమయ్యే అవకాశాలు న్నాయి.మంత్రి కొండా సురేఖ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలిసారిగా స్పందిం చినట్లు తెలుస్తోంది. శనివారం తనను కలిసిన కొందరు సన్ని హితుల వద్ద రేవంత్ చేసినట్లు చెబుతున్న వ్యాఖ్యలు కాంగ్రెస్లో కొత్త చర్చకు స్పందించ లేదు. క్రమశిక్షణ కమిటీ పరిశీలి స్తుందని, ఆ కమిటీ నిర్ణయాన్ని అందరూఅంగీకరించాల్సిందేననే ధోరణిలోనే సీఎం మాట్లాడారు. కానీ, రాఖీ పండుగ జరిగిన మరుసటి రోజే సన్నిహితుల వద్ద అందుకు భిన్నంగా ఒకింత కఠిన వైఖరితోనే మాట్లాడటం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోందని అంటున్నారు.కాంగ్రెస్ పార్టీలో చోటుచేసుకుంటున్న పరిణామా లపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మీడియా చిట్‌చాట్‌లో చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశమ య్యాయి. పార్టీ లైన్ దాటిన వారిపై చర్యలు తీసుకోకపోతే కాంగట

?్రకు నష్టమని, పార్టీలో లీకేజీలను నియంత్రించి క్రమశిక్షణ కాపాడుకోవాలని ఆయన సుచించారు. గ్రూపు తగాదాలు తగ్గించుకోవాల న్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయిన నేపథ్యంలో క్యాబినెట్‌లో మార్పులు, షిప్టి...

నేషనల్ న్యూస్ NATIONAL NEWS రిపోర్టర్

గురువారం - 30 - జూలై - 2026

# గోదావరి పుష్కరాలు--2027 నిర్వహణకు ప్రజాభవన్‌లో ప్రత్యేక అధికారి కార్యాలయం ప్రారంభం.



తెలంగాణ, ఆగస్ట్ 30 నేషనల్ న్యూస్ రిపోర్టర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు గోదావరి పుష్కరాలు అంటే తెలంగాణ, తెలంగాణ అంటే గోదావరి పుష్కరాలు అనేలా దేశం నలుమూలలా తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పే విధంగా గోదావరి పుష్కరాల ఏర్పాట్లు వుండాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీమతి కొండా సురేఖ గారు అన్నారు. భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు తెలంగాణ ఆతిథ్యం, సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనం ప్రతిబింబించేలా వసతుల కల్పన వుండాలని మంత్రి సురేఖ అధికారులకు స్పష్టం చేశారు. రాష్ట్రంలో వచ్చే ఏడాది జూన్ 26 నుంచి నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించిన ఏర్పాట్లను సమర్థవంతంగా సమన్వయం చేసేందుకు ప్రజాభవన్ లోని రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన స్పెషల్ ఆఫీసర్ (ప్రత్యేక అధికారి) కార్యాలయాన్ని ఈ రోజు మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు. కార్యాలయంలోని సెక్షన్లను దేవాదాయ శాఖ అధికారులతో కలిసి మంత్రి నిర్వహణ, తాగునీటి సౌకర్యం, రవాణా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, వైద్య సేవలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై ప్రత్యేక అధికారి కార్యాలయం కీలక సమన్వయ కేంద్రంగా పనిచేయ డంతో పాటు, పుష్కరాల నిర్వహణకు సంబంధించిన పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించడానికి వీలవుతుందని మంత్రి స్పష్టం చేశారు. వచ్చే సంవత్సరం 26 జూన్ నుంచి 7 జూలై వరకు నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను భక్తులకు గొప్ప ఆధ్యాత్మిక అనుభూతినిచ్చే సురక్షితమైన, సౌకర్యవంతమైన పుష్కర యాత్రగా తీర్చిదిద్దేం దుకు సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నదని మంత్రి కొండా సురేఖ తెలిపారు. గోదావరి పుష్కరాలను వైభవోపే తంగా నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డిగారు రూ.1000 కోట్ల నిధులను మంజూరు చేయడం హర్షణీయమని అన్నారు. సరస్వతి నది ఆది, అంత్య పుష్కరాలను ఎంతో వైభవంగా నిర్వహించినట్లే, గోదావరి పుష్కరాలను నిర్వహిస్తామని మంత్రి సురేఖ స్పష్టం





పరిశీలించారు. తర్వాత ప్రత్యేకాధికారి కార్యాలయంలోని నూతన కాన్ఫరెన్స్ హాలులో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో దేవాదా య శాఖ డైరక్టర్ హనుమంత రావు, ఆర్జేసి రామకృష్ణారావు, డిసి కృష్ణ ప్రసాద్, పలువురు దేవాదాయ శాఖ అధికారులు, ఉద్యోగులు,ఇంజనీర్లు,ఆర్కిటెక్ట్ లు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాలు అనగానే ఇప్పటివరకు రాజమహేంద్రవరం పేరు ప్రధానంగా వినిపించేదని, వచ్చే గోదావరి పుష్కరాల నిర్వహణతో తెలంగాణ తన ప్రత్యేకతను చాటుకుని, పుష్కరాలు అంటే తెలంగాణ అనే స్థాయిలో మన రాష్ట్రానికి ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాల నిర్వహణ లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు, జిల్లా యంత్రాంగం, స్థానిక సంస్థలు, దేవాదాయ శాఖల మధ్య సమన్వయానికి ప్రత్యేక అధికారి కార్యాలయం కేంద్ర బిందువుగా పనిచేస్తుందని మంత్రి సురేఖ తెలిపారు. పుష్కరాలకు తరలివచ్చే భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌలిక వసతుల కల్పన, ఘాట్ల అభివృద్ధి, పారిశుధ్య చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక సమ్మక్క- సారక్క జాతరను రెండుసార్లు విజయవంతంగా చేపట్టినట్లు గుర్తు చేశారు. ఈ సందర్భంగా అధికారులు గోదావరి పుష్క రాల ఏర్పాట్లకు సంబంధించిన సమగ్ర ప్రణాళికను మంత్రి కొండా సురేఖ గారికి వివరించారు. గోదావరి పరిహాక ప్రాంతంలో ఎంచుకున్న ప్రాంతాల్లో ఇప్పటికే ఘాట్ల నిర్మాణ పనులు ప్రారంభ మైనట్లు డైరక్టర్ హనుమంత రావు మంత్రి గారికి వివరించా రు. టైర్--1, టైర్--2 పరిధిలో సుమారు 2 కి.మీ మేర ఘాట్‌ల నిర్మాణ పనులు ప్రారంభించగా, మొత్తంగా టైర్ 1, 2, 3 పరిధిలో 5 కి.మీకి పైగా ఘాట్‌లను నిర్మించనున్నట్లు వెల్లడించారు. నిధుల వివరాల పై మంత్రి సురేఖ అధికారులను ఆరా తీయగా, అప్రోచ్ రోడ్ల నిర్మాణా నికి సంబంధించి ఆర్ అండ్ బి, పంచాయత్ రాజ్ శాఖలకు నిధులు విడుదలైనట్లు అధికారు లు తెలిపారు. అలాగే మెడికల్, పోలీస్, టూరిజం శాఖలకు నిధులు మంజూరు చేసినట్లు స్పష్టం చేశారు. దశలవారీగా టెండర్ల నిర్వహణ, నిధుల మంజూరీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు ఘాట్ల నమూనా చిత్రాలను అధికారు లు మంత్రి సురేఖ పరిశీలించా రు. గోదావరి నది పరివాహక ప్రాంతం తెలంగాణలో ఎక్కువగా వున్నందున గోదావరి పుష్కరాల కు సంబంధించిన ఏర్పాట్లను కట్టుదిట్టంగా చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పాత ఘాట్లను పటిష్టం చేస్తూ, కొత్త ఘాట్లను మళ్ళీ వచ్చే పుష్కరాల వరకు మనగలిగేలా పటిష్టంగా నిర్మించాలని మంత్రి సురేఖ అధికారులకు, కాంట్రా క్టర్లకు సూచించారు. నేపాల్ భీకర వరదల్లోనూ కొట్టుకుపో కుండా స్థిరంగా నిలిచిన ఇంటిని ప్రస్తావించిన మంత్రి,ఇటీవల నేపాల్‌లో వచ్చిన భారీ వరదల్లో చుట్టుపక్కల ఎన్నో నిర్మాణాలు కొట్టుకుపోయినా, ఒక ఇల్లు మాత్రం చెక్కుచెదరకుండా నిలిచిన తీరును మంత్రి సురేఖ ఈ సందర్భంగా ప్రస్తావించారు. నాణ్యతకు గొప్ప ఉదాహరణగా ఆ ఇల్లు నిలుస్తుందన్నారు. గోదావరి పుష్కరాల పనులు విషయంలో హడావుడిగా కాకుండా నాణ్యతకు, పటిష్టత కు ప్రాధాన్యత ఇవ్వాలని కాంట్రా క్టర్లకు, అధికారులకు సూచించా రు. గోదావరి పుష్కరాల కోసం చేపట్టే ప్రతి నిర్మాణాన్ని రాజీ పడకుండా నాణ్యతతో చేపట్టా లని మంత్రి సురేఖ స్పష్టం చేశారు. పుష్కరాల కోసం చేసే ఏర్పాట్లను తాత్కాలికమైనవిగా భావించకుండా, భవిష్యత్ కార్యక్రమాలను వుపయోగపడే లా తీర్చిదిద్దాలని ఆదేశించారు. "గోదావరి పరివాహక ప్రాంతంలో ని ప్రముఖ దేవాలయాల అభి వృద్ధి పనులతో పాటు గోదావరి పుష్కర ఏర్పాట్లు కూడా భవి ష్యత్ తరాలు సైతం కీర్తించేలా ఉండాలి. మన ఆధ్యాత్మిక వార సత్వాన్ని కాపాడుతూ, దేవాల యాల ప్రాచీన వైభవానికి మరింత వన్నె తెచ్చేలా, నాణ్యత తో కూడిన శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాలి" అని మంత్రి సురేఖ సూచించారు. భక్తులు స్నానాలు చేసే ఘాట్లలో నీటి ప్రవాహ ఉధృతి ఎక్కువగా వుంటే కొట్టుకుపోయే పరిస్థితు లున్నందున గ్రిల్స్ ను పటిష్టంగా ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళలు బట్టలు మార్చుకు నేందుకు అవసరమైన సౌకర్యా లను పకడ్బందీగా చేపట్టాలని ప్రత్యేకంగా నిర్దేశించారు. అన్ని శాఖల అధికారులు కలిసికట్టు గా, సమన్వయంతో వ్యవహరి స్తూ పుష్కరాల ప్రారంభానికి ముందే ఏర్పాట్లన్నీ పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలని మంత్రి సురేఖ దేవాదాయశాఖ డైరక్టర్ హనుమంతరావుకు సూచించా రు. ఈ సందర్భంగా ప్రజా భవన్ కు వచ్చిన మంత్రి సురేఖ గారికి అర్చకులు, పండితులు వేదమంత్రోచ్చారణతో సాదరంగా స్వాగతం పలికారు.

# పత్రికా విలేఖరి అయ్యుండి.. వ్యవస్థకే తూట్లు పొడుస్తున్న వైనం!

**అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తుల నిర్మాణం.. అక్రమ నిర్మాణానికి అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు నల్లగండ్ల హుడా లేఅవుట్‌లో ప్లాట్ నంబర్ 7-1- 301, ఎల్‌ఐజీ, వ్యవహారంపై అధికారుల మౌనం ఎందుకునిబంధనలు కాపాడాల్సిన వారే ఉల్లంఘనలకు మద్దతిస్తే.. సామాన్యుడి పరిస్థితి ఏమిటి**





రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆగస్టు 30 : (నేషనల్ న్యూస్ రిపోర్టర్) నిబంధనలు పాటించాలని ప్రజలకు సూచించాల్సిన వ్యక్తులే నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వస్తే.. అది కేవలం ఒక నిర్మాణానికి సంబంధించిన వివాదంగా మిగిలిపోదు. వ్యవస్థలోని బాధ్యత, పారదర్శకత, అధికారుల పనితీరుపైనే అనేక ప్రశ్నలు తలెత్తుతాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని జీహెచ్‌ఎంసీ సర్కిల్--49లోని నల్లగండ్ల హుడా లేఅవుట్‌లో ప్లాట్ నంబర్ 7-1- 301, ఎల్‌ఐజీ, కు సంబంధించిన నిర్మాణ వ్యవహారం ప్రస్తుతం ఇలాంటి అనేక ప్రశ్నలకు కేంద్రంగా మారింది.స్థానికుల ఆరోపణల ప్రకారం.. సదరు ప్లాట్‌లో మంజూరైన నిర్మాణ అనుమతులకు విరుద్ధంగా అదనపు అంతస్తులతో నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు ఫిర్యాదులు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదన్నది ప్రశ్నార్థకంగా మారింది.అనుమతులు ఎన్ని? నిర్మాణం ఎన్ని అంతస్తులు ప్లాట్ నంబర్ 7-1- 301, ఎల్‌ఐజీ,కు సంబంధించి వాస్తవంగా ఏ మేరకు నిర్మాణానికి అనుమతి మంజూరైంది? మంజూరైన అనుమతుల ప్రకారం ఎన్ని అంతస్తులు నిర్మించాల్సి ఉంది? ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న అంతస్తుల సంఖ్య ఎంత? అదనపు అంతస్తులకు సంబంధించి సవరించిన అనుమతులు ఏమైనా ఉన్నాయా? ఉంటే వాటి వివరాలు ఏమిటి? అనే అంశాలను అధికారులు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉంది.అనుమతులు ఒకలా.. నిర్మాణం మరోలా ఉంటే దానిని అక్రమ నిర్మాణంగా పరిగణించాలా? లేదా ఎవరి ఒత్తిడి వల్లనైనా చూసీచూడనట్లు వ్యవహరించాలా? అన్న ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.విలేఖరి పాత్రపైనా ఆరోపణలుఇదిలా ఉండగా, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన పత్రికా విలేఖరి సైతం ఈ నిర్మాణ వ్యవహారంలో సంబంధిత నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు మరింత సంచలనం రేపుతున్నాయి. పత్రికా రంగం ప్రజాస్వామ్యానికి నాలుగో స్థంభంగా భావించబడుతుంది. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం, అక్రమాలు జరిగితే వాటిని ప్రశ్నించడం, నిబంధనల ఉల్లంఘనలను వెలుగులోకి తేవడం విలేఖరి బాధ్యత. అలాంటి వృత్తిలో ఉన్న వ్యక్తిపైనే అక్రమ నిర్మాణానికి మద్దతు ఇస్తున్నారనే ఆరోపణలు రావడం పట్ల స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అయితే ఈ ఆరోపణల్లో వాస్తవం ఎంత? నిజంగా సదరు విలేఖరి అక్రమ నిర్మాణానికి మద్దతు ఇచ్చారా? లేక వ్యక్తిగత వివాదాన్ని అక్రమ నిర్మాణంగా చిత్రీకరిస్తున్నారా? అన్న విషయాన్ని కూడా సంబంధిత అధికారులు, నిర్మాణదారులు స్పష్టంగా వెల్లడించాల్సిన అవసరం ఉంది.అధికారుల మౌనం వెనుక కారణమేంట అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జీహెచ్‌ఎంసీ అధికారులపై ఉంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతుంటే నోటీసులు జారీ చేయడం, పనులు నిలిపివేయించడం, అవసరమైతే చట్టపరమైన చర్యలు చేపట్టడం అధికారుల విధి. మరి ప్లాట్ నంబర్ 7-1- 301, ఎల్‌ఐజీ, విషయంలో అధికారులు స్థల పరిశీలన చేశారా? నిర్మాణ అనుమతులను పరిశీలించారా? అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం ఉన్నట్లు గుర్తించారా? గుర్తించి ఉంటే ఇప్పటివరకు తీసుకున్న చర్యలు ఏమిటి? నోటీసులు జారీ చేశారా? నిర్మాణ పనులు నిలిపివేశారా? అన్న ప్రశ్నలకు సమాధానాలు కావాలి. చట్టం ముందు అందరూ సమానమే అయితే.. పత్రికా విలేఖరి అయినా, రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తి అయినా, నిర్మాణదారుడైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవనే సందేశాన్ని అధికారులు ఇవ్వాల్సిందే.సామాన్యుడికో న్యాయం.. పలుకుబడి ఉన్నవారికో మరో న్యాయమా సాధారణ పౌరుడు చిన్నపాటి నిర్మాణం చేపట్టినా అనుమతులు, నిబంధనలు, పన్నులు, పత్రాల పేరుతో అనేక దశల్లో అధికారులను సంప్రదించాల్సి వస్తోంది. మరి ఒకవైపు అనుమతులకు విరుద్ధంగా పెద్ద నిర్మాణం జరుగుతుందని ఆరోపణలు వస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోతే.. సామాన్య ప్రజల్లో ప్రభుత్వ వ్యవస్థపై నమ్మకం ఎలా నిలుస్తుంది అందరికీ ఒకే చట్టం.. ఒకే నిబంధన.. ఒకే విధమైన చర్య ఉండాల్సిందే. లేకపోతే అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలనే ప్రభుత్వ లక్ష్యం ప్రశ్నార్థకంగా మారుతుంది.విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలిఈ వ్యవహారంపై జీహెచ్‌ఎంసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ప్లాట్ నంబర్ 7-1- 301, ఎల్‌ఐజీ,లోని నిర్మాణంపై స్థల పరిశీలన, అనుమతి పత్రాల పరిశీలన, నిర్మాణ అనుమతులతో ప్రస్తుత నిర్మాణాన్ని సరిపోల్చడం వంటి అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల, అక్రమంగా నిర్మించిన అంతస్తులపై నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా, పత్రికా విలేఖరి అక్రమ నిర్మాణానికి అండగా నిలుస్తున్నారనే ఆరోపణల్లో వాస్తవం ఉంటే దానిపైనా సంబంధిత పత్రికా సంస్థ, జర్నలిస్టు సంఘాలు విచారణ జరిపి నిజానిజాలను వెలుగులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.అక్రమ నిర్మాణం ఎవరిదైనా.. అండగా నిలిచేది ఎవరిదైనా.. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే చర్యలు తప్పవు. అధికారుల మౌనం మాత్రం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది. ప్లాట్ నంబర్ 7-1- 301, ఎల్‌ఐజీ, వ్యవహారంలో అసలు నిజం ఏమిటో అధికారుల సమగ్ర విచారణతోనే తేలాల్సి ఉంది..

## ఘనంగా తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



కుప్పం: ఆగస్టు 30 (నేషనల్ న్యూస్ రిపోర్టర్) గుడుపల్లి: తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుడుపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో మాతృభాషపై అభిమానం పెంపొందించడంతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచే లక్ష్యంతో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించేందుకు లయన్స్ క్లబ్ ఆఫ్



కుప్పం వారియర్స్ తరఫున వివిధ క్రీడా కిట్లను అందజేశారు. విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొని ప్రతిభను చాటుకునేలా అవసరమైన ప్రోత్సాహాన్ని అందించడం అభినందనీయమని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు. అలాగే పాఠశాలలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలు, తెలుగు భాషా పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు లయన్స్ క్లబ్ అడ్వైజర్ లయన్ ఎ. మహేష్ చేతుల మీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల్లో పోటీతత్వంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. తెలుగు భాష అభివృద్ధికి, విద్యార్థుల్లో మాతృభాషపై మమకారాన్ని పెంపొందించేందుకు విశేషంగా కృషి చేస్తున్న తెలుగు ఉపాధ్యాయురాలు రుక్మిణిని, విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ శిక్షణ అందిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ స్వాతిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. వారి సేవలను అభినందిస్తూ జ్ఞాపికలు, సత్కారాలతో గౌరవించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీప్రియ, స్కూల్ కమిటీ చైర్మన్ రామచంద్ర, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సెల్వం, డైరెక్టర్ జయరామ్ నాయుడు, ఉపాధ్యాయులు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విద్యార్థుల సంపూర్ణ వికాసానికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే నైపుణ్యం పెంపొందుతాయని తెలిపారు. అదేవిధంగా తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలు, సాహిత్య వారసత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థులు మాతృభాషను గౌరవిస్తూ, దాని పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో పాటు క్రీడా, తెలుగు భాషా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయడంతో కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## బొందలవాడలో వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు రూ.లక్ష విరాళం

**ఉదారత చాటుకున్న వెంకట్ వకుల ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట నరసానాయుడు**



నార్పల,ఆగస్టు 30 నేషనల్ న్యూస్ :- నార్పల మండలం బొందలవాడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠాపనకు వెంకట్ వకుల ఫౌండేషన్ చైర్మన్ ఆలం వెంకట నరసానాయుడు భారీ విరాళాన్ని ప్రకటించారు.విగ్రహ ఏర్పాటు ఖర్చుల నిమిత్తం ఆయన రూ. 1,00,000 (అక్షరాలా ఒక లక్ష రూపాయలు) నగదును కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలం వెంకట నరసానాయుడు గారు మాట్లాడుతూ..సమాజానికి వాల్మీకి మహర్షి అందించిన సేవలు,ఆయన ఆదర్శాలు చిరస్మరణీయమని కొనియాడారు.కేవలం ఈ విరాళమే కాకుండా,గ్రామంలో ప్రతిష్ఠించబోయే వాల్మీకి విగ్రహ కొనుగోలుకు అయ్యే పూర్తి మొత్తాన్ని (అమౌంట్) కూడా తానే స్వయంగా భరిస్తానని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు.వెంకట్ వకుల ఫౌండేషన్ చైర్మన్ చూపిన ఉదారతకు,వారి సేవా గుణానికి బొందలవాడ గ్రామంలోని వాల్మీకి సోదరులు,గ్రామ పెద్దలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.విగ్రహ ఏర్పాటుకు ఇంతటి పెద్ద సాయం అందించడం పట్ల గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేశారు.

## వకుళామాత అన్నదాన భవనం ప్రారంభోత్సవం.



ఆగస్టు 30 నేషనల్ న్యూస్ రిపోర్టర్.నూతన భవనాన్ని స్థానిక శాసన సభ్యులు బండారు సత్యానందరావు అధ్యక్షతన ప్రారంభించిన కేంద్ర సహాయక మంత్రి వర్యులు భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొన్న తణుకు ఆచంట నియోజకవర్గ ఎమ్మెల్యే లు ఆరిమిల్లి రాధాకృష్ణ, పితాని సత్యనారాయణ, ఆలయ ధర్మకర్తలి మండలి సభ్యులు ముదునూరి వెంకటరాజు , ధర్మకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు దూరంగా... క్రీడలకు దగ్గరగా
## కుప్పంలో లున్స్ క్లబ్ ఆధ్వర్యంలో 3కే కరాటే రన్



కుప్పం: ఆగస్టు 30 (నేషనల్ న్యూస్ రిపోర్టర్)కుప్పం జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని శారీరక ఆరోగ్యం, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కోసం లయన్స్ క్లబ్ ఆఫ్ కుప్పం వారియర్స్ ఆధ్వర్యంలో 3కే కరాటే రన్ నిర్వహించారు. ట్రెడిషనల్ అండ్ స్పోర్ట్స్ షోటోకాన్ కరాటే సంస్థకు చెందిన



విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.కడా కార్యాలయం వద్ద ప్రారంభమైన 3కే రన్‌ను డా. బి.ఆర్. సురేష్ బాబు,పీఎంకే యూడీఏ చైర్మన్,మరియు లయన్స్ క్లబ్ అడ్వైజర్ లయన్ ఎ. మహేష్ ప్రారంభించారు. ఈ ర్యాలీలో 200 మందికి పైగా కరాటే విద్యార్థులు పాల్గొని శారీరక ఆరోగ్యం, ఆరోగ్యకరమైన జీవనశైలి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా కరాటే విద్యార్థుల ప్రతిభను అభినందించారు. ఇటీవల చెన్నైలో నిర్వహించిన వరల్డ్ రికార్డ్ కరాటే ఈవెంట్‌లో 23 మంది విద్యార్థులు పాల్గొనడం పట్ల నిర్వాహకులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు.కరాటే విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్న కరాటే మాస్టర్ ఎక్కాంబరంను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించి అభినందించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ డా.వెంకటేష్,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సెల్వం,డైరెక్టర్లు ప్రసాద్,జయరాంనాయుడు, డా. సంజీవ్, పీఈటీ స్వాతి,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.యువత డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలు, మార్షల్ ఆర్ట్స్ ద్వారా ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# లయన్స్ క్లబ్ 'ఉండి'
# ఆధ్వర్యంలో ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు



.కోలమూరు, ఆగష్టు 29 నేషనల్ న్యూస్ రిపోర్టర్.స్థానిక కోలమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో లయన్స్ క్లబ్ ఉండి ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ ద్వారంపూడి నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పూర్వ గవర్నర్ లయన్ ఈపూరి సత్యనారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ా. విజయ భాస్కర్, రీజియన్ చైర్మన్ లయన్,ా.ఎ. జగన్నాధరాజు, జోన్ చైర్మన్ లయన్ అబ్దుల్ గఫూర్ విచ్చేశారు. ప్రముఖ సాహితీవేత్తలు కలిగొట్ల గోపాల శర్మ, లయన్ డాక్టర్ గాదిరాజు రంగరాజు, భాషాభిమానులు చోడవరపు బంగార్రావు, పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని పూడి నాగ వెంకట కల్యాణి తదితరులు వేదికను అలంకరించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఈపూరి సత్యనారాయణ మాట్లాడుతూ మన అమ్మ పాలు ఎంత మధురమో... మన మాతృభాష అంత తీపి. ప్రపంచంలో ఎన్నో భాషలు ఉండవచ్చు, కానీ మన భావాలను, మన సంస్కృతిని, మన అమ్మ ప్రేమను పూర్తిగా పలకగలిగే శక్తి కేవలం మన మాతృభాషకు మాత్రమే ఉంది అన్నారు . క్లబ్ కార్యదర్శి రుద్రరాజు నరసరాజు మాట్లాడుతూ ఈ పవిత్రమైన రోజున, వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు, గిడుగు వెంకట రామమూర్తి పంతులు ను మనం కృతజ్ఞతతో స్మరించుకోవాలి. గ్రంథాలకే పరిమితమైన తెలుగు భాషను, సామాన్యుడి నోటి భాషగా మార్చి, మనకు అందించిన మహనీయుడు ఆయన అని అన్నారుఇతర వక్తలు మాట్లాడుతూ.. మన సంస్కృతికి, జీవన విధానానికి మూలమైన మాతృభాష తెలుగును కాపాడుకోవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. విద్యార్థులు పరభాషలను నేర్చుకుంటూనే, మాతృభాషను గౌరవించాలని, తెలుగు భాషా వికాసానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.అనంతర వేడుకల్లో భాగంగా విద్యార్థులకు 'తెలుగుభాషా వికాసము-ప్రాముఖ్యత' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం భాషా వికాసానికి కృషి చేస్తున్న పలువురు భాషా పండితులను, ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి రూత్ కళ, రీజియన్ సెక్రటరీ సత్తి బ్రమ్హారెడ్డి క్లబ్ ప్రధమ ఉపాధ్యక్షులు ముదునూరి శివరామరాజు సభ్యులు గొట్టుముక్కల రాము,భూపతిరాజు హరనాధరాజు, పాలతీర్థపు నరసింగరావు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్లబ్ కార్యదర్శి వందన సమర్పణతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# వినాయక ఉత్సవాలకు శ్రీకారం కర్రపూజతో శుభారంభం



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 30(నేషనల్ న్యూస్)భద్రాచలం పట్టణ బ్యాంక్ స్ట్రీట్ లో ఏర్పాటు చేసిన వినాయక చవితి మహోత్సవాలకు ముందు నిర్వహించే కర్రపూజ కార్యక్రమం భక్తి శ్రద్ధలతో కొనసాగుతోంది. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాల నిర్మాణానికి ముందు కర్రపూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. పూజా కార్యక్రమం అనంతరం మండపాల నిర్మాణ పనులకు శ్రీకారం చుడుతున్నారు.ప్రతి సంవత్సరం వినాయక చవితి సమీపిస్తుండగానే పట్టణాలు, గ్రామాల్లో యువత, ఉత్సవ కమిటీలు గణేష్ మండపాల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తాయి. ఈ క్రమంలో ముందుగా మండపాల నిర్మాణానికి ఉపయోగించే వెదురు కర్రలు, సామగ్రికి పూజలు నిర్వహించి కర్రపూజ కార్యక్రమాన్ని చేపడతారు.పూజారుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి, పూజా సామగ్రితో కర్రలకు సంప్రదాయబద్ధంగా పూజలు చేస్తారు. అనంతరం గణేష్ మండపం నిర్మాణ పనులను ప్రారంభిస్తారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ఉత్సవాలు విజయవంతంగా జరగాలని, ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా భక్తులు భావిస్తారు.

### - భక్తిశ్రద్ధలతో ఏర్పాట్లు

వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే మండపాలు కేవలం పూజా కార్యక్రమాలకే పరిమితం కాకుండా సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి. ఉత్సవ కమిటీలు, యువకులు కలిసి ఏర్పాట్లు చేస్తూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కర్రపూజతో ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం వినాయక నవరాత్రి ఉత్సవాలకు తొలి అడుగుగా భావిస్తారు.ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు మాట్లాడుతూ, గత సంవత్సరాల మాదిరిగానే ఈ ఏడాది కూడా భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మండపాల వద్ద భద్రత, పారిశుధ్యం, విద్యుత్ సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.విఘ్నాలను తొలగించే వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని కోరుకుంటూ భక్తులు కర్రపూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దళిత, బహుజనుల హక్కులను పరిరక్షించాలి..

**ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలి**

**వివిధ సంఘాల నాయకుల డిమాండ్**

**ఘనంగా ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణ కార్యక్రమం..**



జగిత్యాల జిల్లా, ఆగస్టు 30, నేషనల్ న్యూస్ రిపోర్టర్:దళిత, బహుజన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందించాలని వివిధ అంబేద్కర్, దళిత, బహుజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తావద్ద ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, డిక్కీ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహించే అంబేద్కర్ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ఈ వారం ముఖ్య అతిథులుగా హాజరై కంది కైలాసం, హద్దునూరి నాగేంద్రం పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ దళిత, దళిత, బహుజన వర్గాల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు.రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లు, సంక్షేమ ప్రయోజనాలు అర్హులైన వారికి ఎలాంటి వివక్షకు తావులేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటించి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు తక్షణమే గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు.ప్రజా సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగితే ప్రజలను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సంఘాల నాయకులు హెచ్చరించారు. దళిత, బహుజన వర్గాల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.అలాగే డిక్కీ జిల్లా కో-ఆర్డినేటర్ నల్ల శ్యామ్ మాట్లాడుతూ సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలను దేశ ప్రజలకు అందించిన మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని ప్రజల్లో విస్తృతంగా చాటేందుకు ప్రతి ఆదివారం ఈ స్మరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అంబేద్కర్ ఆశయాల సాధనకు విద్య, చైతన్యం, సామాజిక ఐక్యత అవసరమని, యువత ఆయన బాటలో నడిచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి జేఏసి రాష్ట్ర కార్యదర్శి, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కంటే అంజయ్య, వీరశైవ సమాజం సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు ఏ ఎస్ ఐ చంద్రశేఖర్ , మారం వీరయ్య, సిద్ధాంతి శ్రీనివాస్, క్యాతం మహేందర్, కంది శివకుమార్, మూలస్తం శివకుమార్, ఊదే రాజశేఖర్, ఊదే శివయ్య, ఊదే జితేందర్, గంటె శ్రీనివాస్, మారెల్లి బుచ్చన్న, టి డబ్ల్యూ జే ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మనం జిల్లా ప్రతినిధి మేనేని రవిందర్ రావు, తెలంగాణ శక్తి ఎడిటర్ ఆనంతుల కాంతారావు,మట్టిపూలు పత్రిక సంపాదకులు తక్కళ్ళ దేవయ్య,మాల మహానాడు అఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్,జిల్లా కోశాధికారి గిద్దె శంకర్,దళిత క్రిస్టియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ముద్దమళ్ళ ఆనంద్ ప్రవీణ్ కుమార్,దాసరి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ దాసరి లచ్చయ్య, రుద్ర మనోహర్, సంకె మహేష్, దళిత సంఘాల సీనియర్ నాయకులు దుమాల గంగాధర్, అంబేద్కర్ వాదులు, తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో అత్యాధునిక వైద్య సదుపాయాలు
# పల్లవి సుధీర్స్ మెడికేర్ హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





భీమవరం : ఆగస్టు 30 నేషనల్ న్యూస్ కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు మన భీమవరం పట్టణంలోని అందుబాటులోకి వచ్చేశాయని, అత్యాధునిక వైద్య సదుపాయాలు మెరుగైన వైద్యులతో అందిస్తున్నారని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటి చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం డిఎన్నార్ కళాశాల రోడ్డులో ఆదివారం పల్లవి సుధీర్స్ మెడికేర్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే అంజిబాబు, మాజీ ఎంపీ తోట సీతారామలక్ష్మి ప్రారంభించారు. మన భీమవరం పట్టణం రోజురోజుకు ఎంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుందని, అత్యాధునిక పరికరాలతో వైద్య సేవలను అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. పల్లవి సుధీర్స్ మెడికేర్ హాస్పిటల్ డా నడింపల్లి సుదీర్ వర్మ, డా పల్లవి జంపన మాట్లాడుతూ అత్యాధునిక ఆపరేషన్ థియేటర్, 24 గంటల ఎమర్జెన్సీ సేవలు, ఐయుఐ, ఐవిఎఫ్, ఐసిఎస్ఐ, జనరల్ సర్జరీ మరెన్నో వైద్య సేవలను అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పట్టణంలోని వైద్యులు, పట్టణ ప్రముఖులు,ం కూటమి నాయకులు కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు, తెలుగు మహిళలు పాల్గొనారు.

## 2027 వరల్డ్ కప్ గెలిచి రిటైర్ అవుతా..!

# స్టార్ క్రికెటర్ సంచలన ప్రకటన

**దక్షిణాఫ్రికా స్టార్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ 2027 వన్డే ప్రపంచకప్‌ను సొంతగడ్డపై గెలిచి కెరీర్‌కు ఘనంగా వీడ్కోలు పలకాలని కోరుకుంటున్నాడు. జట్టులో చోటు ఖాయమని చెప్పలేమని, అప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన చేయడమే తన లక్ష్యమని తెలిపాడు. ఒత్తిడిలో సాధించిన రెండు సెంచరీలు తన కెరీర్‌లో ప్రత్యేకమని మిల్లర్ పేర్కొన్నాడు.**







దక్షిణాఫ్రికా స్టార్ మిడిల్‌ఆర్డర్ బ్యాటర్ డేవిడ్ మిల్లర్ తన కెరీర్‌కు ప్రపంచకప్ విజయంతో ముగింపు పలకాలని బలమైన కోరికను వ్యక్తం చేశాడు. 2027లో స్వదేశంలో జరిగే ఐసీసీ వన్డే ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా తరఫున ఆడి, జట్టుకు ట్రోఫీ అందించడమే తన ప్రధాన లక్ష్యమని మిల్లర్ వెల్లడించాడు. 2027 అక్టోబర్ 4 నుంచి నవంబర్ 21 వరకు దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా ప్రపంచకప్ జరగనుంది. దక్షిణాఫ్రికా ఇప్పటివరకు వన్డే ప్రపంచకప్‌ను గెలవలేదు. 2023 ప్రపంచకప్‌లో సెమీఫైనల్ వరకు వెళ్లిన ప్రొటీస్ జట్టు.. కోల్‌కతాలో జరిగిన కీలక మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఓటమిపాలైంది. ఈ నేపథ్యంలో 2027 ప్రపంచకప్ తనకు ఎంతో ప్రత్యేకమని మిల్లర్ చెప్పాడు. కెరీర్ చివరి దశలో ఒక ప్రపంచకప్ ట్రోఫీని అందుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపాడు. అయితే జట్టులో తన స్థానం ఇప్పుడే ఖాయమని చెప్పలేమని, అప్పటివరకు అత్యుత్తమ ప్రదర్శన చేస్తూ జట్టులో చోటు సంపాదించడమే తన లక్ష్యమని స్పష్టం చేశాడు. మిడిల్‌ఆర్డర్‌లో బ్యాటింగ్ చేస్తూ క్లిష్ట పరిస్థితుల్లో మ్యాచ్‌లను ముగించడం తన కెరీర్‌లో అత్యంత గర్వకారణమైన అంశమని మిల్లర్ పేర్కొన్నాడు. ముఖ్యంగా లక్ష్య ఛేదనల్లో ఒత్తిడిని ఎదుర్కొంటూ మ్యాచ్‌ను ఫినిష్ చేయడం తనకు ఎంతో ఇష్టమని చెప్పాడు. ఈ నైపుణ్యాన్ని సాధించడానికి ఎన్నో సంవత్సరాల అనుభవం అవసరమైందని వెల్లడించాడు. ఇటీవల ది హండ్రెడ్ 2026లో సదరన్ బ్రేవ్ తరఫున మిల్లర్ ఎనిమిది మ్యాచ్‌ల్లో 166 పరుగులు చేశాడు. తన ఫామ్‌ను కొనసాగిస్తూ 2027 ప్రపంచకప్ జట్టులో చోటు దక్కించుకోవాలని చూస్తున్నాడు. తన కెరీర్‌లో అత్యంత ఇష్టమైన ఐపీఎల్ జ్ఞాపకంగా 2022లో గుజరాత్ టైటాన్స్‌తో కలిసి సాధించిన టైటిల్ విజయాన్ని మిల్లర్ గుర్తుచేసుకున్నాడు. అలాగే ఒత్తిడిలో సాధించిన రెండు సెంచరీలను తన అత్యుత్తమ ఇన్నింగ్స్‌లుగా పేర్కొన్నాడు. ఆర్‌సీబీపై 101 పరుగులు, ఆస్ట్రేలియాపై దర్బన్‌లో సాధించిన 118 నాటౌట్ తనకు ఎప్పటికీ ప్రత్యేకమని చెప్పాడు. ఇప్పుడు ఆ అనుభవాన్నంతా ఉపయోగించి సొంతగడ్డపై దక్షిణాఫ్రికాకు తొలి వన్డే ప్రపంచకప్ అందించాలనే కలతో మిల్లర్ ముందుకు సాగుతున్నాడు.

## గిల్ తప్పిదాలే మ్యాచ్ డ్రాకు కారణమా?..

# టెస్ట్ డ్రాపై విరుచుకుపడ్డ మాజీ క్రికెటర్


**టెస్టు ఐదో రోజు పిచ్ స్పిన్నర్లకు ఎంతో అనుకూలించినప్పటికీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సరైన వ్యూహాలు అమలు చేయలేకపోయాడని కైఫ్ అభిప్రాయపడ్డాడు. గిల్ ఇంకా కెప్టెన్‌గా ఫినిష్డ్ ప్రొడక్ట్ కాదని, అనుభవంతో మాత్రమే అతడి నాయకత్వ పటిమ పెరుగుతుందని వ్యాఖ్యానించాడు.**






శ్రీలంకతో కొలంబో వేదికగా జరిగిన రెండో టెస్టు మ్యాచ్ గెలిచే అవకాశం ఉన్నప్పటికీ డ్రాగా ముగియడంపై టీమిండియా మాజీ ఆటగాడు మహమ్మద్ కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో స్పందించాడు. టెస్టు ఐదో రోజు పిచ్ స్పిన్నర్లకు ఎంతో అనుకూలించినప్పటికీ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్ సరైన వ్యూహాలు అమలు చేయలేకపోయాడని కైఫ్ అభిప్రాయపడ్డాడు. గిల్ ఇంకా కెప్టెన్‌గా ఫినిష్డ్ ప్రొడక్ట్ కాదని, అనుభవంతో మాత్రమే అతడి నాయకత్వ పటిమ పెరుగుతుందని వ్యాఖ్యానించాడు. మ్యాచ్‌లో బౌలర్లకు కేవలం ఒక్క ఓవర్ స్పెల్ మాత్రమే ఇచ్చి మార్చేయడం లాంటి నిర్ణయాలు బౌలర్ల లయను, ప్రత్యర్థిపై ఒత్తిడిని దెబ్బతీశాయని విమర్శించాడు. ఐదో రోజు పిచ్‌పై మంచి టర్న్ లభిస్తున్న తరుణంలో భారత జట్టు మరింత ఆక్రమణత్మకంగా ఫీల్డ్ సెట్ చేసి ఉండాల్సిందని కైఫ్ అభిప్రాయపడ్డాడు. శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లు కేవలం 3 వికెట్లు మాత్రమే తీయగలగడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచిందని అన్నాడు. ఈ క్రమంలో మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీని కైఫ్ గుర్తు చేసుకున్నాడు. మైదానంలో వికెట్లు పడని సమయంలో విరాట్ కోహ్లీ చూపే అగ్రెషన్, ఎనర్జీ జట్టులో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయని, కొలంబో టెస్టు చివరి రోజు భారత ఆటగాళ్ల బాడీ లాంగ్వేజ్‌లో ఆ కసి కనిపించలేదని పేర్కొన్నాడు. శ్రీలంక యంగ్ బ్యాటర్ సోనాల్ దినుషా రెండు ఇన్నింగ్స్‌లలోనూ సెంచరీలతో చెలరేగడంపై కైఫ్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. గాల్ టెస్టులో కూడా సెంచరీ చేసిన దినుషాపై భారత బౌలర్లు ఎలాంటి ప్రత్యేక వ్యూహం లేకుండా బరిలోకి దిగినట్లు అనిపించిందని అన్నాడు. అతడికి ఫుల్ లెంగ్త్ బంతులు వేయకుండా నిరంతరం షార్ట్ బాల్స్ వేసి పరుగులు సమర్పించుకున్నారని, పక్కా ప్లానింగ్, రీసెర్చ్ లేకపోవడం వల్లే దినుషాను ఔట్ చేయలేకపోయారని అసంతృప్తి వ్యక్తం చేశాడు. అయితే శ్రీలంకకు ఫాలోఆన్ ఇవ్వాలనే గిల్ నిర్ణయాన్ని మాత్రం కైఫ్ సమర్థించాడు. ఎన్ని లోపాలు ఉన్నప్పటికీ ఈ సిరీస్ నుంచి భారత్‌కు దక్కిన అతిపెద్ద పాజిటివ్ అంశం ధ్రువ్ జురెల్ సెంచరీ అని కైఫ్ కొనియాడాడు. గాల్ టెస్టులో లభించిన శుభారంభాన్ని పెద్ద ఇన్నింగ్స్‌గా మలచలేకపోయిన జురెల్, కొలంబోలో ఒత్తిడిని జయించి అద్భుతమైన సెంచరీ సాధించాడని మెచ్చుకున్నాడు. జురెల్ సాంకేతికంగా ఎంతో పరిణతి చెందిన బ్యాటర్ అని, ఒత్తిడిలో ఎలా ఆడాలో నిరూపించుకున్నాడని కైఫ్ ప్రశంసించాడు. ఏది ఏమైనా ఈ డ్రా మ్యాచ్ నుంచి గిల్ కెప్టెన్సీ, బౌలింగ్ ప్లానింగ్ విషయంలో ఎన్నో పాఠాలు నేర్చుకోవాల్సి ఉందన్నాడు.

## ఎలా అనుమతిస్తారు? సంజయ్ బంగర్ కుమార్తెపై విమర్శలు!



టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ బంగర్ కుమార్తె అనయా బంగర్ తమ దేశం తరఫున క్రికెట్ ఆడేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ట్రాన్స్‌జెండర్ పాలసీ కింద అనయా బంగర్ తన టెస్టోస్టిరాన్ లెవెల్స్‌కు సంబంధించి రిపోర్ట్స్ పంపిస్తే ఎలైట్ క్రికెట్ ఆడడంతో పాటు మహిళల బిగ్‌బాష్ ఆడేందుకు అనుమతిస్తామని సీఏ ఒక ప్రకటన విడుదల చేసింది. తాజాగా క్రికెట్ ఆస్ట్రేలియాపై సౌతాఫ్రికా స్టార్ ఆల్‌రౌండర్ మారిజనే కాప్ బహిరంగంగా విమర్శలు వ్యక్తం చేసింది. "ట్రాన్స్‌జెండర్ అథ్లెట్‌గా అనయా బంగర్ క్రికెట్ ఆడేందుకు అనుమతించొద్దు. ఈ విషయంలో క్రికెట్ ఆస్ట్రేలియా అవలంబిస్తున్న వైఖరి పట్ల నేను తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా. అనయా బంగర్ మహిళా క్రికెటర్ ఎంతమాత్రం కాదు. ఆమె ఒక ట్రాన్స్‌జెండర్ అథ్లెట్. ఇది పూర్తిగా హాస్యాస్పదం. ఆమె క్రికెట్ ఆడేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా అనుమతించొద్దని బహిరంగంగా పేర్కొంటున్నా" అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసుకొచ్చింది. ఇక భారత మాజీ క్రికెటర్, కోచ్ అయిన సంజయ్ బంగర్ కుమార్తె అనయా బంగర్, ఈ ఏడాది మార్చిలో లింగ నిర్ధారణ శస్త్రచికిత్స చేయించుకుంది. అనయా బంగర్‌కు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో క్రికెట్ ఆస్ట్రేలియా ఎలైట్ క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్, లింగ వైవిధ్య క్రీడాకారుల చేరిక విధానంలో అనయా బంగర్‌కు తమ దేశం తరఫున క్రికెట్ ఆడేందుకు అనుమతి కల్పిస్తున్నట్లు తెలిపింది. క్రికెట్ ఆస్ట్రేలియా ఎలైట్ క్రికెట్‌లో ట్రాన్స్‌జెండర్, లింగ వైవిధ్య ఆటగాళ్ల విధానం ప్రకారం, సదరు ప్లేయర్ అర్హత పొందాలంటే ఒక ఆటగాడి సీరం టెస్టోస్టెరాన్ కనీసం 12 నెలల పాటు 10 అఎశీశ్రీ/ూ (నానోమోల్స్ పర్ లీటర్) కంటే తక్కువగా ఉండాలి. ఒకవేళ తాము కోరిన విధంగా ఆమె చేయించుకున్న పరీక్షల్లో రిపోర్ట్స్ అన్నీ అనుకూలంగా ఉంటే 2027 మార్చి నుంచి ఆస్ట్రేలియా ఎలైట్ స్థాయిలో క్రికెట్ ఆడేందుకు అనయా బంగర్‌కు అర్హత లభిస్తుంది అని క్రికెట్ ఆస్ట్రేలియా పేర్కొంది. కాగా జాక్వి పార్ట్రిడ్జ్ (జూూ, హెడ్ ఆఫ్ ఇంటిగ్రిటీ), ఎమిలీ యేట్స్ (జూూ, ఇంటిగ్రిటీ పార్ట్‌నర్, లీగల్), పీటర్ రోచ్ (జూూ హెడ్ ఆఫ్ షెడ్యూలింగ్, ఆపరేషన్స్ అండ్ డొమెస్టిక్ క్రికెట్), డాక్టర్ పీటర్ హార్కోర్ట్ (జూూ, యాంటీ-డోపింగ్ మెడికల్ ఆఫీసర్), డాక్టర్ పిప్ ఇంగే (జూూ టీమ్ డాక్టర్)లతో కూడిన నిపుణుల ప్యానెల్ అనయా బంగర్ కేసుపై దృష్టి సారించి, మెడికల్ రిపోర్ట్స్ క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. ఇదే విషయంపై అనయా బంగర్ స్పందిస్తూ.. "అర్హత అనేది ఎంపిక కాదు. ట్రాన్స్‌జెండర్లకు ఎక్కడా ఆడే వీలు లేని సమయంలో క్రికెట్ ఆస్ట్రేలియా నాకు ఒక అవకాశాన్ని ఇచ్చింది. అంతమాత్రానా నాకు జట్టులో స్థానం లభించినట్లు కాదని గుర్తుంచుకోండి. వాళ్లు పెట్టిన షరతులన్నీ అంగీకరించడంతో పాటు టెస్టుల్లో అనుకూల ఫలితాలు వస్తేనే నేను విజయవంతమైనట్లుగా భావిస్తాను. అన్నీ సక్రమంగా జరిగి ఎంపికైనా గెలుపు సాధించినట్లు కాదు. స్థానం నిలబెట్టుకోవాలంటే నేను ఇంకా శిక్షణ పొందాలి, పోటీ పడాలి, రాణించాలి. ఒక క్రికెటర్‌గా నాకంటూ ప్రత్యేక గుర్తింపు ఉండాలని నేను కోరుకుంటున్నా" అని చెప్పుకొచ్చింది.

# లార్డ్స్ టెస్ట్ మధ్యలో ఇమ్రాన్ కుమారుల ఇంటర్వ్యూ బహిష్కరిస్తామని PCB వార్నింగ్? అసలేం జరిగిందంటే?

**లంచ్ బ్రేక్‌లో ఇమ్రాన్ కుమారుల ఇంటర్వ్యూ ప్రసారం చేసిన స్కై స్పోర్ట్స్- తండ్రి ఆరోగ్యంపై తీవ్ర ఆరోపణలు చేసిన కాసిమ్, సులేమాన్- ఇంటర్వ్యూ వద్దంటూ ముందే అభ్యంతరం తెలిపిన PCB**



ఇంగ్లండ్, పాకిస్థాన్ మధ్య లార్డ్స్‌లో జరుగుతున్న రెండో టెస్టు తొలి రోజు అనుకోని ఘటన చోటు చేసుకుంది. ఖఖలో మ్యాచ్ ప్రసారం చేస్తున్న స్కై స్పోర్ట్స్ లంచ్ బ్రేక్‌లో పాకిస్థాన్ మాజీ కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ కుమారులు కాసిమ్, సులేమాన్‌ల ఇంటర్వ్యూను చూపించింది. మాజీ ఇంగ్లండ్ కెప్టెన్ మైకేల్ అథర్టన్ వారితో మాట్లాడారు. దాదాపు 18 నిమిషాల పాటు సాగిన ఈ ఇంటర్వ్యూ ప్రసారం కాకుండా జదీ ముందే ప్రయత్నించినట్లు రిపోర్ట్స్ వచ్చాయి. అయినా స్కై దాన్ని చూపించడంతో జదీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒక దశలో పాకిస్థాన్ ఆటగాళ్లు లంచ్ తర్వాత మైదానంలోకి వస్తారా లేదా అనే వరకు వెళ్లింది. అసలు ఈ ఇంటర్వ్యూలో ఏముంది? ఎందుకు అంత తీవ్రంగా స్పందించిందనే వివరాల్లోకి వెళితే.

### జైలులో ఇమ్రాన్ ఖాన్

1992లో పాకిస్థాన్‌కు వన్డే ప్రపంచకప్ అందించిన కెప్టెన్ ఇమ్రాన్ ఖాన్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చి 2018లో ఆ దేశ ప్రధానమంత్రి అయ్యారు. 2022లో అవిశ్వాస తీర్మానంతో ఆయన ప్రభుత్వం పడిపోయింది. ఆ తర్వాత ఇమ్రాన్‌పై అనేక కేసులు నమోదయ్యాయి. 2023 ఆగస్టు నుంచి ఆయన జైలులో ఉన్నారు. ప్రస్తుతం అతనిపై ఉన్న కేసులో అల్ ఖాదిర్ ట్రస్ట్ కేసు చాలా పెద్దది. ఈ కేసులో అధికారంలో ఉన్నప్పుడు భూమికి సంబంధించిన అక్రమ ప్రయోజనం పొందారనే ఆరోపణలపై 2025 జనవరిలో 14 ఏళ్ల జైలు శిక్ష పడింది. ఇమ్రాన్ మాత్రం తనపై నమోదైన కేసులు రాజకీయ కక్షతో పెట్టినవేనని మొదటి నుంచి చెబుతున్నారు.

### కుమారులు ఏం చెప్పారంటే

లార్డ్స్‌లో అథర్టన్ చేసిన ఇంటర్వ్యూలో కాసిమ్, సులేమాన్ తమ తండ్రి జైలు జీవితం, ఆరోగ్యం గురించి మాట్లాడారు. ఆయనను ఎక్కువసేపు ఒంటరిగా ఉంచుతున్నారని, అవసరమైన వైద్యం సరిగా అందడం లేదని ఆరోపించారు. ఒక కంటిలో చూపు కూడా బాగా తగ్గిందని చెప్పారు. తండ్రి ప్రాణాల విషయంలో తమకు భయంగా ఉందంటూ పాకిస్థాన్ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేశారు. అయితే ఇమ్రాన్‌కు వైద్యం అందించడం లేదనే ఆరోపణలను పాకిస్థాన్ ప్రభుత్వం ఖండిస్తోంది. జైలులో అవసరమైన సదుపాయాలు, వైద్య సేవలు అందుతున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

### జదీకి సమస్య వచ్చింది ఇక్కడే

జదీ ఇంటర్వ్యూ చేసిన వ్యక్తులపై పెద్దగా స్పందించలేదు. కానీ లైవ్ కవరేజ్ మధ్యలో పాకిస్థాన్ ప్రభుత్వంపై ఇలాంటి రాజకీయ ఆరోపణలు ఉన్న ఇంటర్వ్యూను ప్రసారం చేయడంపైనే అభ్యంతరం తెలిపినట్లు తెలుస్తోంది. లంచ్ బ్రేక్‌కు ముందే జదీ స్కై స్పోర్ట్స్‌ను సంప్రదించి ఆ ఇంటర్వ్యూ చూపించవద్దని కోరింది. స్కై కొంత ఆలస్యం చేసినా చివరకు పూర్తి ఇంటర్వ్యూను ప్రసారం చేసింది. దీంతో నిరసనగా రెండో సెషన్‌కు ఆటగాళ్లను మైదానంలోకి పంపకుండా ఉండే ఆప్షన్‌ను కూడా జదీ పరిశీలించింది. ఒకవేళ ప్రసారం చేస్తే లార్డ్స్ టెస్టులో తమ జట్టును ఉపసంహరించుకుంటామని హెచ్చరించింది. కానీ, 18 నిమిషాల ఆ ఇంటర్వ్యూ ప్రత్యక్ష ప్రసారం కావడం గమనార్హం. చివరకు పాకిస్థాన్ ఆటగాళ్లు మైదానంలోకి వచ్చారు. ఆ తర్వాత స్కై స్పోర్ట్స్‌పై అధికారికంగా ఫిర్యాదు చేసింది. పాకిస్థాన్‌లో మ్యాచ్ టెలికాస్ట్ చేస్తున్న ూుు మాత్రం ఆ ఇంటర్వ్యూ భాగాన్ని ప్రసారం చేయలేదు.

### ఇమ్రాన్ ఆరోగ్యంపై పెరిగిన ఆందోళన

ఇమ్రాన్ ఆరోగ్యం విషయంలో గత కొన్ని రోజులుగా కుటుంబం కోర్టును కూడా ఆశ్రయిస్తోంది. అతడ్ని ఇస్లామాబాద్‌లోని షిఫా ఇంటర్నేషనల్ ఆస్పత్రికి తరలించి వైద్యం అందించాలని పాకిస్థాన్ సుప్రీంకోర్టు ఆగస్టు 18న ఆదేశించింది. అయితే అధికారులు ఆయనను ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీకు తీసుకెళ్లి పరీక్షల తర్వాత తిరిగి జైలుకు పంపించారు. దీనిపై పార్టీ కోర్టు ధిక్కరణ పిటిషన్ వేసింది. మరోవైపు సునీల్ గవాస్కర్, కపిల్ దేవ్, అలన్ బోర్డర్, ఆడమ్ గిల్‌క్రిస్ట్, మైకేల్ అథర్టన్ సహా 22 మంది మాజీ అంతర్జాతీయ కెప్టెన్లు కూడా ఇమ్రాన్‌కు సరైన వైద్యం అందించాలని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌కు లేఖ రాశారు.

### పాక్ బౌలర్ల జోరు

ఈ వ్యవహారం బయట నడుస్తుండగా లార్డ్స్‌లో పాకిస్థాన్ బౌలర్లు టెస్టులో బాగానే ఆడారు. టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ ఎంచుకున్న పాకిస్థాన్ తొలి రోజు ముగిసే సమయానికి ఇంగ్లండ్‌ను 248/9కు పరిమితం చేసింది. మహ్మద్ అబ్బాస్ నాలుగు వికెట్లు తీయగా, మహ్మద్ అలీ మూడు వికెట్లు పడగొట్టారు. ఇంగ్లండ్ తరఫున జేమీ స్మిత్ 61, జోర్డాన్ కాక్స్ 55 పరుగులతో జట్టును ఆదుకున్నారు. వెలుతురు తగ్గిపోవడంతో తొలి రోజు ఆట ముందుగానే ముగిసింది.

# గ్రాండ్ చెస్ టూర్ చరిత్ర సృష్టించిన ప్రజ్ఞానంద తొలి భారతీయుడిగా ఘనత

**15-13 తుది స్కోరుతో టైటిల్ సొంతం- తొలి గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌తో పాటు 2 లక్షల డాలర్ల ప్రైజ్‌మనీ- గ్రాండ్ చెస్ టూర్‌ను గెలిచిన తొలి భారతీయుడిగా రికార్డు**




భారత యువ గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద రమేశ్?బాబు చెస్ ప్రపంచంలో సరికొత్త చరిత్ర సృష్టించాడు. సెయింట్ లూయిస్‌లో గురువారం (స్థానిక కాలమానం ప్రకారం) జరిగిన గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్‌లో అమెరికా గ్రాండ్‌మాస్టర్ ఫాబియానో కరువానాపై అద్భుతమైన పునరాగమనం చేసి విజయం సాధించాడు. దీంతో తన కెరీర్‌లో తొలి గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్ టైటిల్‌ను సొంతం చేసుకోవడంతో పాటు, 2 లక్షల డాలర్ల ప్రథమ బహుమతిని కూడా దక్కించుకున్నాడు. ఈ విజయంతో ప్రజ్ఞానంద అరుదైన ఘనత సాధించాడు. చెస్.కామ్ ప్రకారం, గ్రాండ్ చెస్ టూర్ టైటిల్‌ను గెలుచుకున్న తొలి భారతీయుడిగా రికార్డు నెలకొల్పాడు. ఒక దశలో ప్రత్యర్థి కరువానా స్పష్టమైన ఆధిక్యంలో ఉన్నప్పటికీ, ఒత్తిడిని అధిగమించిన ప్రజ్ఞానంద వరుస విజయాలతో మ్యాచ్‌ను తనవైపు తిప్పుకున్నాడు. ర్యాపిడ్ గేమ్‌లలో అద్భుతంగా రాణించి ఆధిక్యంలోకి వచ్చిన అతడు, ఆ తర్వాత బ్లిట్జ్ గేమ్‌లలోనూ కీలక పాయింట్లు సాధించి టైటిల్‌ను ఖాయం చేసుకున్నాడు.

### ఆరు పాయింట్ల వెనుకబడి

ఫైనల్ రోజు ప్రజ్ఞానంద, కరువానా కంటే ఆరు పాయింట్ల వెనుకబడి ప్రారంభించాడు. దీంతో మ్యాచ్‌లో విజయం సాధించాలంటే అతడు ఆరంభం నుంచే దూకుడుగా ఆడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలా త్వరగానే మ్యాచ్?ను తనవైపునకు తిప్పుకున్నాడు. ర్యాపిడ్ విభాగంలో సాధించిన ఈ విజయాలు ప్రజ్ఞానందకు ఎంతో కీలకంగా మారాయి. ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచుతూ, తనకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకున్నాడు. అనంతరం బ్లిట్జ్ గేమ్‌లలో కరువానాను సమం చేశాడు. చివరకు 15-13 తుది స్కోరుతో టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

### తొలి బ్లిట్జ్‌లో ఉత్కంఠ

మొదటి బ్లిట్జ్ గేమ్‌లో ప్రజ్ఞానందకు గెలిచే అవకాశాలు లభించాయి. అయితే సమయం తక్కువగా ఉన్న సమయంలో చోటుచేసుకున్న గందరగోళంలో అతడు కొంత తడబడ్డాడు. దీంతో అతడి పరిస్థితి కొద్దిసేపు క్షీణించింది. అయినప్పటికీ కరువానా ఆ అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకోలేకపోయాడు. చివరకు ఆ గేమ్ డ్రాగా ముగిసింది.

### కీమర్‌పైనూ సత్తా

ఇదిలా ఉండగా, జీఎమ్ విన్సెంట్ కీమర్‌తో జరిగిన పోరులోనూ ప్రజ్ఞానంద అద్భుత ప్రదర్శన చేశాడు. మూడో దశలో ఇద్దరూ ఒక్కో విజయం సాధించినప్పటికీ, బ్లిట్జ్‌లో ప్రజ్ఞానంద పూర్తిగా ఆధిపత్యం చెలాయించాడు. వరుసగా నాలుగు గేమ్‌లను గెలుచుకుని, మరో గేమ్ మిగిలి ఉండగానే మ్యాచ్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. చివరకు 18-12 తేడాతో విజయం సాధించాడు.

### క్లాసిక్ గేమ్‌లో ఓటమి

అంతకుముందు బుధవారం జరిగిన క్లాసిక్ గేమ్‌లలో ప్రజ్ఞానందకు కరువానా నుంచి గట్టి సవాల్ ఎదురైంది. తొలి క్లాసిక్ గేమ్‌లో కరువానా చేతిలో 6-0 తేడాతో ఓటమి చవిచూశాడు. దీంతో ప్రజ్ఞానందపై ఒత్తిడి మరింత పెరిగింది. అయితే రెండో క్లాసిక్ గేమ్‌లో అతడు పుంజుకున్నాడు. ఆ గేమ్‌ను 3-3తో డ్రా చేసుకుని మ్యాచ్‌లో నిలిచాడు. అలా ఈ టోర్నీలో టాప్-3 స్థానాల్లో నిలిచిన ప్రజ్ఞానంద గ్రాండ్ చెస్ టూర్ టోర్నీకి నేరుగా అర్హత సాధించి, టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు.

### 18 మంది ఖరారు

టోటల్ చెస్ పైలెట్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టూర్ టోర్నీలో ప్రజ్ఞానందతో పాటు భారత స్టార్ ప్లేయర్లు అర్జున్, ఇరిగేశి, వైశాలి పోటీపడుతున్నారు. ఈ ఏడాది నవంబర్ 10న ఆరంభమయ్యే ఈ టోర్నీలో మొత్తం 24 మంది ప్లేయర్లు ఆడనుండగా, ఇప్పటిదాకా 18 మంది ఖరారయ్యారు. బ్లిట్జ్, ర్యాపిడ్, ఫాస్ట్ క్లాసికల్ ఫార్మాట్లలో పోటీలను నిర్వహిస్తారు. ఇటీవల నార్వే చెస్ టైటిల్, సెయింట్ లూయిస్ ర్యాపిడ్, బ్లిట్జ్ టైటిల్, గ్రాండ్ చెస్ టూర్ ఫైనల్స్ నెగ్గి ప్రజ్ఞానంద జోరు మీద ఉన్నాడు. అతడి సోదరి వైశాలి మహిళల క్యాండిడేట్స్ టైటిల్‌ను కైవసం చేసుకుంది. తెలంగాణ కుర్రాడు అర్జున్ గత కొన్నేళ్లుగా ర్యాపిడ్, బ్లిట్జ్‌లో స్థిరంగా రాణిస్తున్నాడు. ఈ ముగ్గురు ఈ టోర్నీలో ఎలా ఆడతారో చూడాలి.

నాలుగు గ్రూపులుగా విడిపోయి

ప్రపంచ నంబర్‌వన్ మాగ్నస్ కార్ల్‌సన్, అమెరికా స్టార్లు ఫాబియానో కరువానా, వెస్లీ సో తదితరులు ఈ పోటీల్లో ఆడుతున్నారు. 24 మంది పాల్గొనే ఈ టోర్నీలో ప్లేయర్లు గ్రూప్‌కు ఆరుగురు చొప్పున నాలుగు గ్రూపులుగా విడిపోయి తలపడతారు. లీగ్ దశ డబుల్ రౌండ్ రాబిన్ పద్ధతిలో జరుగుతుంది. ప్రతి గ్రూప్‌లో తొలి రెండు స్థానాల్లో నిలిచిన ప్లేయర్లు నాకౌట్‌కు అర్హత సాధిస్తారు. టోటల్ చెస్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ టూర్‌లో భాగంగా మొత్తం నాలుగు టోర్నీలు జరుగుతాయి.

# సిరీస్ గెలిస్తే, ఏం లాభం? తగ్గిన టీమ్‌ఇండియా పర్సంటేజ్ WTC ఫైనల్ ఛాన్స్?లు ఎలా ఉన్నాయంటే?

**శ్రీలంకతో టెస్టు సిరీస్? విజయం - 1-0తో గెలుచుకున్న భారత్ అయినప్పటికీ డబ్ల్యూటీసీ టేబుల్?లో నో యూజ్**




శ్రీలంక పర్యటనలో రెండు మ్యాచ్?ల టెస్టు సిరీస్?ను 1-0తో దక్కించుకున్నప్పటికీ వరల్డ్? టెస్టు ఛాంపియన్?షిప్?లో భారత్?కు ప్రయోజనం కలగలేదు. ఈ పర్యటనలో తొలి మ్యాచ్?లో విజయం సాధించిన టీమ్‌ఇండియా, రెండో టెస్టును డ్రా చేసుకుంది. దీంతో సిరీస్ సొంతమైనా డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో భారత్ స్థానంలో ఎలాంటి మార్పు రాలేదు. ఈ టెస్టు సిరీస్‌కు ముందు పాయింట్ల పట్టికలో ఐదో స్థానంలో ఉన్న భారత్, సిరీస్ గెలిచిన తర్వాత కూడా అదే ప్లేస్?లో కొనసాగుతోంది.

### సిరీస్ దక్కినా తగ్గిన పర్సంటేజీ

సిరీస్?లో తొలి మ్యాచ్?ను గెలుచుకున్న భారత్ పాయింట్ పర్సంటేజీని మెరుగుపర్చుకొంది. ఆ మ్యాచ్ అనంతరం టీమ్‌ఇండియా పాయింట్ పర్సంటీజీ 48.15 నుంచి 53.33కు పెరిగింది. ఇక రెండో మ్యాచ్?లోనూ గెలుపొంది పట్టికలో నాలుగో స్థానంలోకి దూసుకెళ్లాలని భారత్ భావించింది. అందుకు అనుగుణంగానే మ్యాచ్?ను ఆరంభించింది. తొలి నాలుగు రోజులు భారత్?దే ఆధిపత్యంగా సాగింది. కానీ, ఐదో రోజు మాత్రం అదృష్టం శ్రీలంకను వరించింది. ఆ జట్టు ఆల్?రౌండ్ సొనాల్ దినుషతోపాటు లోయార్డర్ క్రీజులో పాతుకుపోవడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ ఫలితం భారత్? పర్సంటేజీని దెబ్బతీసింది. టేబుల్?లో పొజిషన్? మారకపోగా, భారత్ గెలుపు శాతం 53.33 నుంచి 51.52కి పడిపోయింది. మరోవైపు, శ్రీలంక గెలుపు శాతం 33.33గా ఉంది. ఆ జట్టు ఆరో స్థానంలోనే కొనసాగుతోంది. ఒకవేళ భారత్ ఈ టెస్టు సిరీస్‌ను 2-0తో గెలిచి ఉంటే బంగ్లాదేశ్?ను వెనక్కినెట్టి నాలుగో ప్లేస్?కు దూసుకెళ్లేది!

### ఇకపై కఠిన సవాల్

2025-27 ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఇప్పటివరకు మొత్తం 11 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో ఐదు విజయాలు, నాలుగు ఓటములు ఉన్నాయి. ఇంకో రెండు టెస్టులను డ్రా గా ముగించింది. ఈ ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్?లో ఫైనల్‌కు చేరాలంటే భారత్ ఇకపై మరింత కష్టపడాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో భారత్ ఇంకా ఏడు టెస్టు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లలో శుభ్‌మన్ గిల్ నాయకత్వంలోని జట్టుకు కఠిన సవాలు ఎదురుకానుంది. ఇందులో రెండు న్యూజిలాండ్?తో, మరో ఐదు ఆస్ట్రేలియాతో ఆడాల్సి ఉంది. ఈ నేపథ్యంలో భారత్ ఎంతమేర రాణిస్తుందో చూడాలి.

### టాప్?లో ఆసీస్

ప్రస్తుతం డబ్ల్యూటీసీ 2025-27 పాయింట్ల పట్టికలో 80.00 గెలుపు శాతంతో ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతోంది. డిఫెండింగ్ ఛాంపియన్ సౌతాఫ్రికా 75.00 గెలుపు శాతంతో రెండో స్థానంలో ఉంది. 72.22 పాయింట్ పర్సంటేజీతో న్యూజిలాండ్ మూడో ప్లేస్?లో ఉండగా, 55.56 శాతంతో బంగ్లాదేశ్ నాలుగో పొజిషన్?లో కొనసాగుతోంది.

### ఔజ ఫైనల్? అవకాశాలు

డబ్ల్యూటీసీలో భారత్ ఫైనల్? అవకాశాలు క్లిష్టంగా మారాయి. తదుపరి ఆడనున్న ఏడు టెస్టుల్లోనూ భారత్ నెగ్గితే అప్పుడు పాయింట్ పర్సంటేజీ 70.37కు చేరుకుంటుంది. ఆరు విజయాలు సాధించి, ఒకదాంట్లో ఓడిపోతే 65 శాతంతో ఉంటుంది. ఒకవేళ న్యూజిలాండ్‌తో 0- 2తో ఓడిపోయి, స్వదేశంలో ఆస్ట్రేలియాపై 5- 0తో గెలిస్తే అప్పుడు భారత్ 59.26 పర్సంటేజీతో ఉంటుంది. అప్పుడు ఫైనల్?కు చేరుతుందని గ్యారెంటీ లేదు. ఇతర జట్ల ఫలితాలపై టీమ్‌ఇండియా అవకాశాలు ఆధారపడి ఉంటాయి.

# శ్రీముఖి ఆ ఖాళీని భర్తీ చేయగలదా?



బుల్లితెరపై తన చురుకుదనం, ఎనర్జీతో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన శ్రీముఖి, తాజాగా రిలీజైన మా ఇంటి బంగారం సినిమాతో మరోసారి ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. యాంకర్‌గా ఇప్పటికే భారీ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకున్న ఆమె, సినిమాల్లో మాత్రం ఇప్పటివరకు పెద్దగా గుర్తింపు పొందిన క్యారెక్టర్లను అందుకోలేకపోయింది. కానీ ఈ సినిమా పరిస్థితి కొంత భిన్నంగా కనిపిస్తోంది. ఈ సినిమాలో శ్రీముఖికి దక్కిన పాత్ర పెద్దది కాక పోయినా, కథలో తన ఉనికిని స్పష్టంగా చాటు కునేలా ఉండటం విశేషం. ముఖ్యంగా కుటుంబ నేపథ్యంలో సాగే సన్నివేశాల్లో ఆమె చూపించిన నేచురల్ యాక్టింగ్ ఆడియన్స్ ను ఆకట్టు కుంటోంది. గతంలో తెరపై కనిపించినప్పుడు ఎక్కువగా తన టెలివిజన్ ఇమేజ్ ప్రభావం కనిపిం చేదనే అభిప్రాయం ఉండేది. కానీ ఈ సినిమాలో మాత్రం పాత్రకు తగ్గట్టుగా తనను పూర్తిగా మార్చు కుని కనిపించిందనే ప్రశంసలు వినిపిస్తున్నాయి. ఇది శ్రీముఖి కెరీర్‌కు పెద్ద మలుపు అవుతుందా అనే ప్రశ్నకు ఇప్పుడే సమాధానం చెప్పడం కష్టమే కానీ, ఈ సినిమా చూశాక డైరెక్టర్లు, రైటర్స్ కు ఆమె గురించి కొత్త ఆలోచన కలిగించే అవకాశం మాత్రం ఉంది. ముఖ్యంగా ఫ్యామిలీ స్టోరీస్, మధ్యతరగతి నేపథ్య పాత్రలు లేదా హీరోహీరోయిన్ల చుట్టూ తిరిగే ప్రామినెంట్ సపోర్టింగ్ రోల్స్ కోసం శ్రీముఖిని పరిశీలించే అవకాశాలు పెరగొచ్చని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక్కడ మరో ఆసక్తికరమైన అంశం కూడా ఉంది. ప్రస్తుతం టాలీవుడ్‌లో బలమైన మహిళా క్యారెక్టర్ ఆర్టిస్టుల కొరత గురించి తరచూ చర్చ జరుగుతోంది. ఒకప్పుడు ఫ్యామిలీ మూవీస్ లో కీలకంగా కనిపించిన వారు ఇప్పుడు వయసు పెరిగి పెద్ద వారవడంతో పరిమితంగా మాత్రమే సినిమాలు చేస్తున్నారు. కొత్త తరం నుంచి కూడా ఆ స్థాయిలో గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్టులు పెద్ద సంఖ్యలో కనిపించడం లేదు. దీంతో డైరెక్టర్లు తరచూ ఒకే ముఖాలపై ఆధారపడాల్సి వస్తోంది. అలాంటి సమయంలో ప్రేక్షకులకు పరిచయమైన, నటనపై పట్టున్న, కుటుంబ ప్రేక్షకుల్లో మంచి ఇమేజ్ కలిగిన శ్రీముఖి వంటి నటి ఇండస్ట్రీకి ఉపయోగపడే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆమెకు గ్లామర్ ఇమేజ్ మాత్రమే కాకుండా కామెడీ, ఎమోషనల్ సీన్స్, కుటుంబ కథలలో సహజంగా ఒదిగిపోయే సామర్థ్యం కూడా ఉందని ఈ సినిమా ద్వారా మరోసారి రుజువైందని విశ్లేషకులు చెబుతున్నారు. అందుకే మా ఇంటి బంగారం సినిమా శ్రీముఖికి సక్సెస్ కు మించి, ఆమెను ఓ యాంకర్ గా కాకుండా నటిగా మళ్లీ ఇండస్ట్రీ ముందుకు తీసుకొచ్చి, ఆమెలోని నటనను ప్రూవ్ చేసేలా చేసింది. సరైన పాత్రలు, సరైన దర్శకులు దొరికితే టాలీవుడ్‌లో మహిళా క్యారెక్టర్ ఆర్టిస్టుల విభాగంలో శ్రీముఖి ఒక ప్రత్యేక స్థానం సంపాదించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఈ సినిమా ఆ ప్రయాణానికి తొలి అడుగు అవుతుందేమో చూడాలి.

# 'సేవ్ ద టైగర్స్-3' వెబ్ సిరీస్




**రివ్యూ నటీనటులు: ప్రియదర్శి- అభినవ్ గోమఠం- చైతన్యకృష్ణ- పావని గంగిరెడ్డి-జోర్దార్ సుజాత- దేవయాని శర్మ- గంగవ్వ- వెన్నెల కిషోర్- గుండు సుదర్శన్- శ్రీకాంత్ అయ్యంగార్- మిర్చి కిరణ్ తదితరులు.**
**సంగీతం: వెంకటస్వామి**
**ఛాయాగ్రహణం: ఎస్. వి.విశ్వేశ్వర్**
**రచన-ప్రదీప్ అద్వైతం-విజయ్ నమోజు- జి.ఎస్.గౌతమ్**
**నిర్మాతలు: శివ మేక- సాహితి చింతలపూడి**

దర్శకత్వం: శ్రీరామ్ ఎరగం భార్యా బాధితుల కష్టాల నేపథ్యంలో తెలుగులోనే కాదు వివిధ భాషల్లో బోలెడన్ని సినిమాలు వచ్చాయి. పెళ్లిని ఒక బూచిలా.. పెళ్లయిన మహిళల్ని రాకాసుల్లా చూపిస్తూ వినోదాన్ని పండించడం రచయి తలు -దర్శకులకు అలవాటైన వ్యవహారమే. ఐతే ఈ పాత కథా వస్తువునే ఎంచుకున్నప్పటికీ.. జోక్స్ ఎక్కడా హద్దులు దాటకుండా.. మహిళలు సైతం ఎంజాయ్ చేసేలా.. వాళ్ల వైపు నుంచి నుంచి కథను బ్యాలెన్స్ చేస్తూ.. చాలా వరకు లైట్ హార్టెడ్ హ్యూమర్ తో సన్ని వేశాలను నడిపిస్తూ.. అక్క డక్కడా కొంచెం ఎమోషన్ కూడా జోడించి ప్రేక్షకు లను మెప్పించిన సిరీస్..

సేవ్ ద టైగర్స్. ఈ తరహా కథలకు రెండో సీజన్ తీయడానికి ఏమంటుంది అనిపిస్తుంది కానీ.. ఈ టీం మాత్రం సీజన్-2ను సైతం బోర్ కొట్టించకుండానే నడిపించింది. కానీ దీనికి మూడో సీజన్ అంటే.. వర్కవుట్ చేయడం కష్టమే అని.. ఓవర్ డోస్ అయిపోతుందనే సందేహాలే కలిగాయి. కానీ ఈ సారి కథకు ఫాంటసీ ఎలి మెంట్ జోడించి.. మరోసారి ఎంగేజ్ చేసింది టీం. కథ పరంగా వైవిధ్యం తోడవడం.. స్క్రీన్ ప్లేతోనూ మ్యాజిక్ చేయడం.. జోకులు ఎప్పట్లాగే పేలడంతో మరోసారి 'సేవ్ ద టైగర్స్'తో జర్నీ మంచి కాలక్షేపాన్నిస్తుందిట.

వ్యాటే సర్ ప్రైజ్ పశు వుల కొట్టానికి ఆనుకుని ఉండే ఇల్లొద్దు.. గేటెడ్ కమ్యూనిటీకి వెళ్దామని పోరు పెట్టే భార్యతో కొట్లాడే ఘంటా రవి (ప్రియదర్శి).. తాను రైటింగ్ లో కొనసాగాలని అనుకుంటున్నప్పటికీ భార్య అభీష్టం మేరకు అయిష్టంగా ఐటీ ఉద్యోగం చేస్తున్న రాహుల్ (అభినవ్ గోమఠం).. తనకు అక్రమ సంబంధం ఉందని అనుమానించే భార్యతో పోట్లాడుతున్న విక్రమ్ (చైతన్య కృష్ణ)..

ఈ ముగ్గురి జీవితాలు సీజన్-3లో కొత్త మలుపు తీసుకుంటాయి. పెళ్లి అనే బంధంలో తమను ఇరికించాడంటూ స్వర్గలోకంలో ఉన్న ఇంద్రుడిని ఈ ముగ్గురూ తిట్టుకోవడంతో.. వాళ్ల ఆకాంక్షలకు తగ్గట్లే జీవి తాలుంటే ఎలా ఉంటుందో వారికి పరిచయం చేస్తాడు ఇంద్రుడు. మరి ఆ ఆ జీవితాలు వారికి నచ్చాయా.. దాని వల్ల వాళ్ల సంసారాలు బాగు పడ్డాయా.. ఆ జీవితాలనే వారు కోరుకున్నారా లేక పాత వాటికే పరిమితం అయ్యారా అన్న నేపథ్యంలో ఈ కథ నడుస్తుంది. చాలా ఏళ్ల కిందట తమిళంలో '12 బి' అనే సినిమా ఒకటి వచ్చింది. 'కిక్' శ్యామ్ అందులో హీరో. ఒక ఇంటర్వ్యూ కోసం బయల్దేరిన హీరో బస్సు మిస్సయినందుకు ఫీలవుతాడు. ఐతే ఒకవేళ అతనా బస్సు ఎక్కి ఉంటే జీవితం ఎలా ఉండేదో చూపిస్తూ.. ఎక్కకపోవడం వల్ల తన లైఫ్ ఎలా ఉండేదో రెండు కోణాల్లో చూపిస్తాడు అందులో దర్శకుడు.ఇలాంటి కాన్సెప్ట్స్ హాలీవుడ్ సినిమాల్లోనూ ఉన్నాయి. 'సేవ్ ద టైగర్' రైటర్స్ వాటి నుంచి స్ఫూర్తి పొందారో ఏమో కానీ.. స్ఫ గమ్మత్తయిన ఆ పాయింటునే ఈ సిరీస్ కు అప్లై చేశారు. దీని వల్ల సిరీస్ కు ఒక కొత్తదనం వచ్చింది. ఏడు ఎపిసోడ్ల పాటు బోర్ కొట్టకుండా ఈ కథను నడిపించడానికి తగ్గ మంచి ముడిసరుకును ఎంచుకున్న రైటర్లు ప్రదీప్ అద్వైతం.. విజయ్ నమోజు.. జి.ఎస్.గౌతమ్ దాని చుట్టూ ఇంట్రెస్టింగ్ సీన్లు రాసుకున్నారు. గత సీజన్లలో మాదిరే మంచి ఫన్ ఉన్న డైలాగులు జోడించారు. ఆర్టిస్టులు అందరూ తమకు అలవాటైన పాత్రల్లో చాలా కాన్ఫిడెంటుగా నటించడం.. మంచి టైమింగ్ తో డైలాగులను పేల్చడంతో సిరీస్ ఎక్కడా బోర్ కొట్టకుండా సాగిపోతుంది. దర్శకుడు శ్రీరామ్ ఎరగం తొలి రెండు సీజన్ల ఫ్లోను అలాగే కంటిన్యూ చేశాడు. తక్కువ నిడివితో సాగిపోయే ఎపిసోడ్లు మంచి కాలక్షేపాన్ని ఇస్తాయి. ఈ సిరీస్ లో సన్నివేశాలు.. డైలాగులు ఎంత లైట్ హార్టెడ్ గా..

ట్రెండీగా ఉంటాయంటే ఇంద్రుడు చిత్రగుప్తుడిని మిస్టర్ గుప్తా అని సంబోధిస్తాడు. ల్యాప్ టాప్ ముందు పెట్టుకుని తన టైంలైన్లోకి వచ్చే వీడియోల గురించి ప్రస్తావిస్తాడు. పురాణ పాత్రలను కూడా ట్రెండీగా ప్రెజెంట్ చేయడం ద్వారా ఎక్కడా ఫన్ తగ్గకుండా చూశారు మేకర్స్. ఐతే కేవలం వినోదంతో సరిపెట్టకుండా.. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న సర్దుబాట్లతో ఎలా కాపురాలు చక్కబడతాయనే విషయాన్ని కూడా ప్రభావవంతంగా చెప్పారు. సంబంధిత సన్నివేశాల్లో మెలోడ్రామాతో పిండేయకుండా సింపుల్ సీన్లతోనే ఇవ్వాల్సిన సందేశాన్ని ఇచ్చారు. మొదటి మూడు ఎపిసోడ్లలో కామెడీ ఆకర్షణ అయితే.. చివరి రెండు ఎపిసోడ్లలో ఎమోషన్ బాగా వర్కవుట్ అయింది. అక్కడక్కడా కొన్ని సన్నివేశాలు నెమ్మదించిన భావన కలగడం.. హీరోల డూప్లికేట్లు వచ్చాక కొన్ని చోట్ల సన్నివేశాల్లోని గందరగోళం.. కొన్ని చోట్ల శ్రుతి మించిన బూతులు ఈ సిరీస్ లో చెప్పుకోదగ్గ మైనస్ పాయింట్లు. వాటిని మినహాయిస్తే 'సేవ్ ద టైగర్స్-3' బాగా ఎంగేజ్ చేస్తుంది. కథ పరంగా గత సీజన్ల కంటే ఇది కొత్తగా.. థ్రిల్లింగ్ గా ఉంటుంది. ఆర్టిస్టుల్లో అందరూ పోటీ పడి పెర్ఫామ్ చేశారు. హీరోల పాత్రల గురించైతే చెప్పాల్సిన పని లేదు. ప్రియదర్శి.. అభినవ్.. కృష్ణచైతన్య ముగ్గురూ కూడా తమ పాత్రలతో చెడుగుడు ఆడేశారు. కామెడీ టైమింగ్ విషయంలో ఎవరికి వారే అన్నట్లు అదరగొట్టారు. ముగ్గురూ మంచి సింక్ లో సాగుతూ చేసిన అల్లరి ప్రేక్షకులను కడుపుబ్బ నవ్విస్తుంది. అందరిలోకి అభినవ్ జోకులు బాగా పేలాయి. పని మనిషితో అతడి కాంబినేషన్ మరోసారి పేలింది. కథానాయికలు జోర్దార్ సుజాత.. పావని గంగిరెడ్డి.. దేవయాని శర్మ కూడా మంచి పెర్ఫామెన్స్ ఇచ్చారు. వెన్నెల కిషోర్ పాత్రను ఇంకొంచెం పొడిగించి ఉంటే బాగుండేదనిపిస్తుంది. గుండు సుదర్శన్.. శ్రీకాంత్ అయ్యంగార్.. మిర్చి కిరణ్ సహా మిగతా ఆర్టిస్టులంతా బాగా చేశారు. రైటర్లతో పాటు దర్శకుడి పనితనానికి ప్రశంసలు దక్కుతాయి. వెంకటస్వామి మ్యూజిక్.. విశ్వేశ్వర్ ఛాయాగ్రహణం బాగా కుదిరాయి. నిర్మాణ విలువలకు ఢోకా లేదు. గత రెండు సీజన్లలాగే 'సేవ్ ద టైగర్స్' మూడో సీజన్ కూడా చక్కటి కాలక్షేపమే.

**చివరగా: టైగర్స్ మళ్లీ గర్జించారు**

**రేటింగ్ - 3/5**



# షోల్డర్ లెస్ అందాలతో గత్తర లేపుతున్న పవన్ కళ్యాణ్ హీరోయిన్!




ప్రముఖ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా గత ఏడాది ప్రేక్షకుల ముందుకు వచ్చిన యాక్షన్ ఓరియెంటెడ్ చిత్రం ఓజీ. ఈ సినిమాలో కన్మణి పాత్రతో పవన్ కళ్యాణ్ సరసన తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది ప్రియాంక మోహన్. ఈ సినిమాతో పవన్ కళ్యాణ్ హీరోయిన్ గా మరింత పాపులారిటీ సొంతం చేసుకుంది. అలాంటి ఈ ముద్దుగుమ్మ ఒకవైపు వరుస సినిమాలలో అవకాశాలు అందుకుంటూనే మరొకవైపు సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకునే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగానే ఎప్పటికప్పుడు ఒకవైపు ట్రెడిషనల్ గా మరొకవైపు గ్లామర్ టచ్ తో అటు ఫ్యాషన్ ప్రియులను కూడా ఆకర్షిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా మరో లేటెస్ట్ ట్రెండీ ఔట్ఫిట్ తో ఆడియన్స్ ముందుకు వచ్చింది. షోల్డర్ లెస్ ఫ్రాక్ ధరించి తన అందాలతో మరింత హొయలు పోయింది. ఖారా కపాస్ బ్రాండ్ కి చెందిన ఎల్ వేర్ ఫాల్ 25 కలెక్షన్స్ నుండి ఎంపిక చేసిన స్ట్రక్చర్డ్ ఆక్స్ఫర్డ్ కాటన్ తో డిజైన్ చేసిన సుబ్రా మ్యాక్సీ డ్రెస్ ధరించి తన డ్రెస్ తో అందరి దృష్టిని ఆకట్టుకుంది. మిరమిట్లు గొలిపే ఎరుపు రంగు పూల ప్రింట్లతో డిజైన్ చేసిన ఈ షోల్డర్ లెస్ బ్లాక్ కలర్ మ్యాక్సీ డ్రెస్ ఈమె అందాన్ని ప్రకటింపు చేసింది. ఇకపోతే ఈమె ధరించిన ఈ డ్రెస్ మార్కెట్ రేటు ప్రకారం సుమారుగా రూ.9,770 నుండి రూ.10,855 మధ్య ఉంటుంది. డ్రై క్లీన్ మాత్రమే చేయగలిగే ఇలాంటి లేటెస్ట్ ఔట్ఫిట్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చి ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. మొత్తానికి అయితే ప్రియాంక షేర్ చేసిన ఈ లేటెస్ట్ అవుట్ ఫిట్ చూపరులను విపరీతంగా అలరి స్తోంది. ఇకపోతే ఈ మధ్యకాలంలో ప్రియాంక మోహన్ రేంజ్ గ్లోబల్ స్థాయికి పాకి పోయిందని చెప్పాలి. వరుసగా పలు చిత్రాలు చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆడియన్స్ ను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్న ఈమెను కొరియా టూరిజం ఆర్గనైజేషన్ కొరియా టూరిజంకి గౌరవ రాయబారిగా నియమించింది. ముఖ్యంగా కొరియన్ సంస్కృతిని అనుభవ పూర్వక ప్రయాణాలను ప్రోత్సహించడానికి, సౌత్ ఇండియాలో ప్రియాంక మోహన్ కి ఉన్న ప్రజాదారణను ఉపయోగించుకొని.. కొరియా టూరిజంను అభివృద్ధి చెందించడం కోసం దక్షిణ కొరియా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ముఖ్యం గా ఈ ఎంపిక ఈమె నటించిన క్రాస్ కల్చరల్ నెట్ ఫ్లిక్స్ ప్రాజెక్ట్ మేడ్ ఇన్ కొరియా తర్వాతే ఇండియా -దక్షిణ కొరియా మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడానికి జరిగినట్లు సమాచారం. ఇక ప్రియాంక మోహన్ చిత్రాల విషయానికి వస్తే.. మేడ్ ఇన్ కొరియా తరువాత తమిళ యాక్షన్ చిత్రం అరసన్ తో పాటు కన్నడ ప్రాజెక్టు 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్ వంటి చిత్రాలలో ఈమె నటిస్తోంది.

# నేపోకిడ్ నోరు జారిన ఫలితం.. సోషల్ మీడియాలో పంచ్‌లే పంచ్‌లు!



సామాజిక మాధ్యమాలలో సహజంగానే నేపోకిడ్స్ లేదా నటవారసురాళ్లపై తీవ్ర వ్యతిరేకత నెలకొంది. ప్రతిభావంతులైన ఔట్ సైడర్స్ కి అవకాశాలు రాకపోవడానికి కారకులు అంటూ విమర్శల్ని ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు నేపోకిడ్ ఆలియా చేసిన ఓ కామెంట్ తీవ్ర దుమారం రేపుతోంది. జనం ఆలియాపై రివర్స్ పంచ్‌లతో విరుచుకుపడుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే.... బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ తాజాగా ఒక పబ్లిక్ వేదికపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. భారతదేశంలో మహిళా ప్రాధాన్యత కలిగిన యాక్షన్ సినిమాలకు తానే -పయనీర్- (ఆద్యురాలు) అన్నట్లుగా మాట్లాడిన ఒక వీడియో క్లిప్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. సామాజిక మాధ్యమాల వేదికగా ఈ వీడియోపై నెటిజన్లు రకరకాల పంచ్‌లు, సెటైర్లతో దారుణంగా ట్రోల్ చేస్తున్నారు. వైరల్ అవుతున్న ఈ వీడియోలో ఆలియా భట్.. భారతదేశంలో మహిళా సెంట్రిక్ యాక్షన్ సినిమాలకు తానే పునాది వేసినట్లుగా సోషల్ మీడియాల్లో వచ్చే కామెంట్లను తాను ఎంతో సంతోషంగా అంగీకరించింది. దీంతో నెటిజన్లు నేపో క్వీన్ అంటూ ఎద్దేవా చేస్తున్నారు. యాక్షన్ జానర్‌లో తనకు మించిన వారు లేరన్నట్లుగా ఆలియా ప్రవర్తించడం చూసి... తోటి - సీనియర్ నటీమణులను గౌరవించడం ఆలియాకు అస్సలు తెలియదంటూ నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ సందర్భంగా భారతీయ చలనచిత్ర పరిశ్రమలో యాక్షన్ సినిమాలతో మెప్పించిన ఎందరో దిగ్గజ నటీమణుల పేర్లను నెటిజన్లు గుర్తుచేస్తున్నారు. బ్లాక్ అండ్ వైట్ కాలంలోనే అదిరిపోయే యాక్షన్, భీకరమైన స్టంట్స్‌తో అదరగొట్టిన -ఫియర్‌లెస్ నాడియా- మొదలుకొని... హేమమాలిని, శ్రీదేవి, రేఖ వంటి సీనియర్ స్టార్ల వరకు ఎందరో మహిళా ప్రాధాన్యత కలిగిన చిత్రాల్లో రాణించారని గుర్తుచేస్తున్నారు. ఆలియా కంటే ముందే వీరంతా ఇండస్ట్రీలో సరికొత్త చరిత్ర సృష్టించారని కామెంట్స్ పెడుతున్నారు. అంతేకాకుండా... సమకాలీన నటీమణులైన ప్రియాంక చోప్రా, కంగనా రనౌత్, దీపికా పదుకోన్, సోనాక్షి సిన్హా, కత్రినా కైఫ్, తాప్సీ వంటి వారు కూడా కళ్ళు చెదిరే యాక్షన్ సీన్లతో ప్రేక్షకులను అలరించారని సోషల్ మీడియాలో నెటిజన్లు ఉదాహరణలతో సహా వివరిస్తున్నారు. వీరెవ్వరూ కానట్టు కేవలం ఆలియా భట్ మాత్రమే యాక్షన్ చిత్రాలకు ఆద్యురాలిగా క్రెడిట్ తీసుకోవాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని మండిపడుతున్నారు. సాధారణంగానే ఇండస్ట్రీలో నెపోటిజం (వారసత్వం)పై వచ్చే విమర్శల వల్ల ఆలియా భట్ తరచూ వార్తల్లో నిలుస్తుంటుంది. ఇప్పుడు ఏకంగా బాలీవుడ్ చరిత్రనే మార్చేసి... తానే యాక్షన్ సినిమాలకు పయనీర్ అని చెప్పుకోవడం ఈ నేపోకిడ్ అహంకారానికి నిదర్శనమని నెటిజన్లు ట్రోల్ చేస్తున్నారు. సినిమా ఇండస్ట్రీలో ఎంతో మంది సీనియర్లు సాధించిన విజయాలను కనీసం గుర్తించకుండా ఆలియా ఇలా నోరు జారడంపై సోషల్ మీడియా వేదికగా జనం పంచ్‌ల మీద పంచ్‌లు వేస్తున్నారు. ఆలియా భట్ నటించిన యాక్షన్ ఎంటర్ టైనర్ -ఆల్ఫా- జూలై 3న విడుదల కానుంది. ప్రతిష్ఠాత్మక యష్ రాజ్ ఫిలింస్ ఈ చిత్రాన్ని నిర్మించింది. ప్రస్తుతం ప్రమోషన్స్ లో బిజీగా ఉన్న ఆలియా కొన్నిసార్లు హోస్ట్ ప్రశ్నలకు తడబడుతూ ఇలా దొరికిపోతోందన్నమాట!

# గ్లామర్‌కు కొత్త అర్థం... అమైరా బాల్కనీ ఫోటోషూట్ వైరల్!



బాలీవుడ్ నటి అమైరా దస్తూర్ తన సరికొత్త గ్లామరస్ ఫోటోషూట్‌తో సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. బాల్కనీలో నిలబడి ఆమె ఇచ్చిన మైండ్ బ్లోయింగ్ పోజులు కుర్రకారు గుండెల్లో మంటలు పుట్టిస్తున్నాయి. కేవలం అందంతోనే కాకుండా, "నేను రాయలేని కవిత్వాన్ని జీవిస్తున్నాను" అంటూ ఆమె పెట్టిన క్యాప్షన్ కూడా నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫొటోల్లో ఆమె ఎక్స్‌ప్రెసివ్ కళ్లు, నేచురల్ గ్లామర్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. ఆ విశేషాలు చూద్దాం. అదిరిపోయే అవుట్‌ఫిట్.. కళ్ళు తిప్పుకోలేరు: ఈ హాట్ ఫోటోషూట్‌లో అమైరా వేసుకున్న దుస్తులు చాలా స్టైలిష్‌గా ఉన్నాయి. ఆమె సింపుల్‌గా ఉండే తెల్లటి స్లీవ్‌లెస్ క్రాప్డ్ బ్రాలెట్‌తో పాటు, హై-వేస్టెడ్ లైట్-వాష్ డెనిమ్ షార్ట్స్ ధరించింది. ఈ షార్ట్స్‌కు ఉన్న రగ్గడ్ డిజైన్, పెద్ద పాకెట్స్ ఆమె లుక్‌కు మరింత బోల్డ్ అండ్ ట్రెండీ టచ్ ఇచ్చాయి. ఇక దీనికి తోడు సింపుల్ గోల్డ్ హూప్ ఇయర్ రింగ్స్ పెట్టుకుని, తన వేవీ హెయిర్‌ను వదిలేసి అమైరా దేవకన్యలా మెరిసిపోతోంది. ాూశ్రీంశీ =ఖుం - మొదటిసారి మెగా క్లిన్ కారా ఫేస్ రివీల్.. వ్యాటే సర్ ప్రైజ్ాూంజవతీఅంవఎవత్ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ కామెంట్ల వర్షం: అమైరా ఈ ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయడమే ఆలస్యం, నిమిషాల్లోనే వైరల్‌గా మారిపోయాయి. ఆమె లుక్‌కు ఫిదా అయిన అభిమానులు లైకులు, కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. "సూపర్ స్టైల్", "అద్భుతమైన అవుట్‌ఫిట్", "చాలా అందంగా ఉన్నావు", "అమేజింగ్ లుక్" అంటూ నెటిజన్లు రకరకాలుగా కామెంట్లు పెడుతూ సోషల్ మీడియా పేజీలను నింపేస్తున్నారు. ఇక ఈ బాల్కనీ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో తెగ ట్రెండ్ అవుతున్నాయి. ధనుష్ సరసన సూపర్ హిట్ బ్రేక్: అమైరా కెరీర్‌లో అతిపెద్ద బ్రేక్ వచ్చింది మాత్రం సౌత్ సినిమాతోనే. 2015లో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ సరసన 'అనేగన్' అనే రోమాంటిక్ థ్రిల్లర్‌లో నటించి బ్లాక్‌బస్టర్ హిట్ అందుకుంది. ఇక ఈ సినిమాలో ఆమె నటనకు గాను బెస్ట్ డెబ్యూటెంట్ విభాగంలో ప్రతిష్ఠాత్మక 'సైమా' అవార్డు కూడా దక్కింది. ఆ సినిమాతో సౌత్‌లో ఆమెకు ఫ్యాన్ బేస్ బాగా పెరిగింది. అన్ని భాషల్లోనూ సత్తా చాటుతూ: అమైరా కేవలం హిందీ, తమిళ సినిమాలకే పరిమితం కాలేదు. తెలుగు, పంజాబీ భాషల్లోనూ వరుస సినిమాలు చేస్తూ బిజీగా మారింది. ఇక తెలుగులోనూ మెరిసిన ఈ బ్యూటీ, నెట్‌ఫ్లిక్స్ ఒరిజినల్ మూవీ 'జోగి', ప్రభుదేవాతో 'బఘీర' మరియు 'బంబై మేరీ జాన్' వంటి పాపులర్ వెబ్ సిరీస్‌లలో వైవిధ్యమైన పాత్రలు పోషించి వర్సటైల్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకుంది. అలాగే 'ఫుర్తీలా' వంటి పంజాబీ సినిమాలతో అక్కడి ప్రేక్షకులను కూడా అలరించింది. గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు, నటనకు ప్రాధాన్యమున్న పాత్రలను కూడా చేయగలనని అమైరా దస్తూర్ నిరూపించుకుంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అటు గ్లామర్ డోస్ పెంచుతూనే, ఇటు కెరీర్‌లో విభిన్న ప్రాజెక్టులతో దూసుకుపోతోంది. ఈ బాల్కనీ ఫోటోషూట్ ద్వారా తనే ఒక కవిత్వంలా మారిపోయిన అమైరా, ముమ్ముందు మరెన్నో మంచి సినిమాలతో ప్రేక్షకులను అలరించాలని, మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్దాం.

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH- 515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANANTHAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016